# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 318 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శుక్రవారం 02-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





22A జాబితా నుంచి
5 రకాల భూముల తొలగింపు



ఇతరులకు ఆట
టీఆర్ఎస్‌కు ధర్మం


## జపాన్‌ను వెనక్కి నెట్టిన భారత్.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే!




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి

## మూడు కార్పొరేషన్లు పక్కా

- పరోక్షంగా అధికారులకు తెలియజేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- జీహెచ్ఎంసీ పరిధిలో మూసీ నదికి దక్షిణాన ఉన్న నాలుగు జోన్లు, నగరంలోని సికింద్రాబాద్, గోల్కొండ జోన్లు





- కొత్త నగరపాలక సంస్థలు ఏర్పాటయ్యే వరకు కేటాయించిన జోన్ల పరిధిలో పరిపాలనను పర్యవేక్షించాలి

**జోన్లవారీగా డివిజన్ల సంఖ్య..**

| | |
|---|---|
| **జీహెచ్ఎంసీ పరిధిలో..** | |
| శంషాబాద్ | 17 |
| రాజేంద్రనగర్ | 29 |
| చార్మినార్ | 25 |
| ఖైరతాబాద్ | 25 |
| గోల్కొండ | 26 |
| సికింద్రాబాద్ | 28 |
| **సైబరాబాద్..** | |
| కూకట్‌పల్లి | 23 |
| శేరిలింగంపల్లి | 26 |
| కుత్బుల్లాపూర్ | 27 |
| **మల్కాజిగిరి..** | |
| మల్కాజిగిరి | 26 |
| ఎల్బీనగర్ | 24 |
| ఉప్పల్ | 24 |

హైదరాబాద్: ముత్యాల నగరం ఫిబ్రవరి మూడో వారానికల్లా మూడు నగరపాలక సంస్థలుగా ఆవిర్భవించబోతోంది. అందుకు తగ్గట్టే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పోలీస్ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించింది. మిగతా.. 2లో




## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్‌గా భారత్

- దేశంలో 1.46 లక్షల కిలోమీటర్లకు చేరిన జాతీయ రహదారులు
- 2014తో పోలిస్తే ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంలో భారీ వృద్ధి
- ప్రమాద బాధితులకు దేశవ్యాప్తంగా ఉచిత వైద్య సాయం అమలు
- క్షతగాత్రులను ఆదుకునే వారికి రూ.25 వేల రివార్డు పెంపు

# గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి

- ★ కాలుష్యరహిత మహానగరంగా హైదరాబాద్
- ★ కోర్ అర్బన్ ప్రాంతం పూర్తిగా ప్రక్షాళన: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ★ ప్లాస్టిక్‌పై నిషేధం.. డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీలు
- ★ రోడ్లపై గుంతలు, చెత్త కనిపించడానికి వీల్లేదు
- ★ జోనల్ కమిషనర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో ఉండాలి..
- ★ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలి
- ★ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలపై సీఎం సమీక్ష



హైదరాబాద్: రాష్ట్ర రాజధాని మహానగరాన్ని పూర్తి కాలుష్య రహితంగా మార్చడంలో భాగంగా ప్లాస్టిక్‌ను నిషేధించడంతో పాటు డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాలను (ఈవీలు) ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రహదారులపై గుంతలు, చెత్త ఎట్టి పరిస్థితుల్లోనూ కనిపించడానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 30 0 వార్డులుగా పునర్వ్యవస్థీకరించినట్లు చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మిగతా.. 2లో

## స్టీల్ దిగుమతులపై భారత్ టారిఫ్‌లు

చైనా విషయంలో భారత్ మరో కీలక నిర్ణయం




చైనా నుంచి వచ్చే ఉక్కు(స్టీల్) ఉత్పత్తులపై భారత్ సుంకాలు

మూడేళ్ల పాటు ఈ సుంకాలు కొనసాగుతాయని భారత్ స్పష్టం

## కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ విస్తృతి

- రాష్ట్రంలో 2 వేలకు మించి పాజిటివ్ కేసులు
- ఇప్పటికే 22కు చేరిన మరణాలు
- మూడేళ్లుగా అత్యధిక పీడితులు చిత్తూరు జిల్లాలోనే




అమరావతి: రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు గణనీయంగా పెరిగాయి. గత రెండేళ్లలోనూ ఏటా వేయికి పైగా కేసులు వచ్చినా, అధికారికంగా మరణాలు నమోదు కాలేదు. ఈసారి ఏకంగా పాజిటివ్ కేసుల్లో మరణాల సంఖ్య 22కి చేరింది. అన్ని జిల్లాల్లోనూ కేసులు గుర్తిస్తున్నా.. గత మూడేళ్లుగా చిత్తూరు జిల్లాలోనే తీవ్రత ఎక్కువగా ఉంది. మిగతా.. 2లో

**పరీక్షలు.. పాజిటివ్ కేసులు**

| సంవత్సరం | పరీక్షలు | పాజిటివ్ కేసులు |
|---|---|---|
| 2023 | 7,281 | 1,295 |
| 2024 | 10,150 | 1,613 |
| 2025 | 11,271 | 2,150 |




## ఇకపై వాదనలకు 'టైం' లిమిట్!

- గంటల తరబడి వాదనలకు ఫుల్‌స్టాప్
- కోర్టు సమయం ఆదా, వేగవంతమైన న్యాయమే లక్ష్యం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశాలతో సర్క్యులర్

# అమిత్‌షా @ మమత

- మేం వచ్చాక పిట్టనైనా రానివ్వం: అమిత్‌షా
- ఉగ్రదాడుల్ని ఆపలేని షా రాజీనామా చేయాలి: మమత
- చొరబాటుదారులకు మమత దన్ను
- కేంద్రానికి భూమి ఇవ్వక కంచె వేయలేకపోతున్నాం





కోల్‌కతా: ఎన్నికల్లో లబ్ధి పొందడానికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ బంగ్లాదేశీల చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. దీనివల్ల గత కొన్నేళ్లలో రాష్ట్రంలో జనాభా కూర్పు ప్రమాదకర రీతిలో మారిపోతోందని చెప్పారు. పశ్చిమబెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం కోల్‌కతాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చొరబాట్లపై బెంగాల్ ప్రజల్లోనూ కలవరం ఉందని, 2026 ఎన్నికల్లో 2/3వ వంతు ఆధిక్యంతో భాజపా అధికారంలోకి వచ్చి ఈ బెడదకు అడ్డుకట్ట వేస్తుందని చెప్పారు. ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, మిగతా.. 2లో

## 2 వారాల్లో 3వ హత్య




బంగ్లాదేశ్‌లో ప్రాణాలు కోల్పోయిన మరో హిందువు

ఉద్దేశపూర్వకంగా అతడిని హత్యచేయలేదని మియా చెప్పారు

"పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ సరదాగా గన్‌ను బిశ్వాస్ వైపు

# ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్నాం

## కొత్త ఏడాది మీకందరికీ మంచి జరగాలి: ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది మంది లబ్ధిదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, పింఛను సొమ్మును లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ఒకరోజు ముందుగా అందజేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఇప్పటివరకు పింఛన్ల కోసం రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మందికి పింఛన్లు అందించేందుకు రూ.2743 కోట్లను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి నెల 1వ తేదీన పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, నూతన సంవత్సర శుభ సందర్భంగా డిసెంబర్ 31వ తేదీనే ఇళ్ల వద్ద పింఛన్లు పంపిణీ చేసే ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛన్ల పంపిణీ తమ ప్రభుత్వానికి ఎంతో సంతృప్తినిచ్చే సంక్షేమ కార్యక్రమమని చంద్రబాబు నాయుడు గారు అన్నారు. మరొకసారి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ట్వీట్ చేశారు.




## తెలంగాణలో 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

- కొత్త ఏడాదిలో ప్రకటన వెలువడే అవకాశం
- రెండేళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులు
- సిబ్బందిపై పనిభారం తగ్గించేందుకు ప్రభుత్వ నిర్ణయం

## అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్




అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా హరీష్ రావు, సబిత, తలసాని

- శాసనమండలి ఉపనేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- మండలి విప్‌గా దేశపతి శ్రీనివాస్‌కు బాధ్యతలు
- అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం

# గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి

మొదటి పేజి తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు.

చెరువులు కాపాడుకోవాలి

'సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన చేపడుతున్నాం. జోనల్ కమిషనర్లు జనవరి నుంచి ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మీదే. రోడ్లపై ఎక్కడా చెత్త, గుంతలు ఉండకూడదు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. వీటితో పాటు చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు జనవరి నుంచి నాలాల్లో పూడికతీత పనులు మొదలు పెట్టాలి.

యాక్టివిటీ జోన్స్‌గా పెద్ద చెరువులు

12 జోన్లలోని చెరువులు, కుంటలు, నాలాలను పూర్తిగా మ్యాపింగ్ చేయాలి. ఆక్రమణలను తొలగించి వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. పెద్ద చెరువులను గుర్తించి వాటిని పునరుద్ధరించి యాక్టివిటీ జోన్స్‌గా అభివృద్ధి చేయాలి. నెలకు 3 రోజులు పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి.

వీధి దీపాలన్నీ వెలగాలి

నగరంలో ఏ ప్రాంతం అంధకారంలో ఉండడానికి వీల్లేదు. వీధి దీపాలు సరిపడా ఉండడమే కాదు.. అవి వెలిగేలా చర్యలు తీసుకోవాలి. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ చర్యలు చేపట్టాలి. ప్రతి పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ (చెత్త తొలగింపు) డ్రైవ్ నిర్వహించాలి. సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై వీలైనంత త్వరగా స్పందించాలి. రాబోయే ఐదేళ్లకు కార్యాచరణను రూపొందించుకుని ముందుకు వెళ్లాలి. కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లతో నిత్యం సంబంధాలు, సమాచార వ్యవస్థ కలిగి ఉండాలి. క్యూర్ ఏరియాలోని ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారు. అందరూ కలిసి పనిచేస్తేనే నగర భవిష్యత్తు బాగుంటుంది..' అని ముఖ్యమంత్రి అన్నారు.

ఆహార భద్రతపై నిర్లక్ష్యం వద్దు..

'క్యూర్ పరిధిలోని హోటళ్లలో ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాలకు అందుబాటులో ఉన్న స్థలాన్ని కేటాయించి సొంత భవనాలు నిర్మించాలి. నెలకోసారి జోనల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహిస్తా..' అని సీఎం చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ అశోక్‌రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జోనల్ కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ విస్తృతి

మొదటి పేజి తరువాయి

గత మూడేళ్లుగా చిత్తూరు జిల్లాలోనే తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో 2023లో 548 పాజిటివ్ కేసులు రాగా, 2024లో 514, ఈ ఏడాది ఇప్పటివరకు 491 వరకు నమోదయ్యాయి. అక్కడ వ్యాధి ఉద్ధృతికి మూలాలపై వైద్యారోగ్య, అనుబంధ శాఖలు దృష్టి సారించలేదన్న విమర్శలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలోనూ 2023లో 276, 2024లో 184, ఈ ఏడాది 99 కేసులు బయటపడ్డాయి. ఈ ఏడాది కేసుల తీవ్రతలో కాకినాడ (198), విశాఖపట్నం (158) జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆసుపత్రుల్లో చేరుతుండటంతో ప్రాణాల మీదకు వస్తోంది. పరిసరాల అపరిశుభ్రత, జాగ్రత్తలపై అవగాహన లేమి సమస్యగా మారుతున్నాయి.

అధ్యయనం దిశగా అడుగులు

శుభ్రత లేమి, తేమ ఉన్న పొదలు, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో తేపీటి పురుగు (చిగ్గర్ మైట్) సంచారం ఎక్కువ. ఇది కొత్తగా పుట్టుకొచ్చిన కీటకం కాదని, ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నా.. కీటకం ప్రమాదకరంగా రూపాంతరం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మరణాలు నమోదు కావడం కలవరపెడుతోంది. వ్యాధి పూర్వాపరాలపై లోతుగా అధ్యయనానికి, బ్యాక్టీరియాలో రకాలు గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఏటా ఏదో ఒక వ్యాధి, ప్రజారోగ్యానికి సవాలు విసిరే సమస్యలు వెలుగు చూస్తున్నందున వైద్య రంగంలో పలు విభాగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులుగా నియమించి వారి సూచనలతో పరిస్థితిని చక్కదిద్దుతోంది. తాజాగా అంటువ్యాధుల కట్టడికి జాతీయ వైద్యసంస్థలు, కీలక రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది.

# అమిత్‌షా - మమత

మొదటి పేజి తరువాయి

ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, చొరబాటుదారుల్ని తరిమికొట్టడమే ప్రధాన ఎజెండాగా నిలుస్తుందని తెలిపారు. "బెంగాల్ ప్రభుత్వం భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోంది. ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో లేని సమస్య ఇక్కడే ఎందుకు ఉందో మమత సమాధానమివ్వాలి. మేం అధికారంలోకి వచ్చాక చొరబాటుదారుల్ని కాదు కదా.. పక్షుల్ని కూడా రానివ్వనంత దృఢంగా దానిని నిర్మిస్తాం. చొరబాట్ల సమస్య యావద్దేశానిది. దీనివల్ల మన సంస్కృతి-సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయి. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలుతున్నాయి. ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడింది. భాజపాను గెలిపిస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటుచేసి, ఉద్యోగాలు కల్పిస్తుంది" అని హామీ ఇచ్చారు.

దుశ్శాసనుడు వచ్చారు: మమత

అమిత్ షా వ్యాఖ్యలపై మమత ఘాటుగా స్పందించారు. ఆయనను దుశ్శాసనుడితో పోల్చారు. దేశంలో ఉగ్రదాడుల్ని ఆపలేకపోయినందుకు ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సరిహద్దులో కంచె ఏర్పాటుకు భూమి ఇవ్వడం లేదన్న వ్యాఖ్యలను తోసిపుచ్చారు. బంకురాలో ఒక సభలో ఆమె పాల్గొని అమిత్ షాపై నిప్పులు చెరిగారు. 'శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బెంగాల్‌కు వచ్చారు. ఎన్నికలు రాగానే దుర్యోధన, దుశ్శాసనులిద్దరూ కనిపిస్తారు. బెంగాల్ నుంచే ఆక్రమణదారులు వస్తున్నారా? కశ్మీర్లో లేరా? పహల్గాంలో దాడులు చేసింది ఎవరు? ఎర్రకోట ఉగ్రదాడి వెనుక ఎవరున్నారు? బెంగాల్‌నే ఆడిపోసుకుంటారెందుకు?' అని ప్రశ్నించారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో జరుగుతున్న అతిపెద్ద కుంభకోణమే 'ఓటర్ల జాబితా ముమ్మర సవరణ' (ఎస్ఐఆర్) అని ఆరోపించారు. చట్టబద్ధమైన ఓటర్లలో ఒక్కరి పేరును జాబితా నుంచి తొలగించినా దిల్లీలోని ఈసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. "ఎస్ఐఆర్ పేరుతో రాష్ట్ర ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారు. దీని కారణంగా ఇప్పటికే 60 మంది మృతిచెందారు. పత్రాల పరిశీలన కోసం వృద్ధులను పిలుస్తున్నారు. ఇలాంటి వేధింపులను ప్రజలు సహించరు. పశ్చిమబెంగాల్‌లో భాజపా అధికారంలోకి రావడానికి వారు అనుమతించరు" అని ఆమె పేర్కొన్నారు.

# మూడు కార్పొరేషన్లు పక్కా

మొదటి పేజి తరువాయి

జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరి 10వరకు ఉండటంతో.. నగరపాలక సంస్థల ఏర్పాటు ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిందని, పాలకమండలి గడువు పూర్తవగానే మూడు మహా నగరాలు ఏర్పాటవుతాయనే విషయంపై సచివాలయంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఆయన వ్యాఖ్యలను పరిశీలిస్తే.. ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలో మూసీ నదికి దక్షిణాన ఉన్న నాలుగు జోన్లు, నగరంలోని సికింద్రాబాద్, గోల్కొండ జోన్లు ఉంటాయి. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్లతో గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీసీఎంసీ), మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్లతో గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(జీఎంఎంసీ) ఏర్పాటవుతాయని అంచనా వేస్తున్నారు. అందులో భాగంగానే.. రాష్ట్ర ప్రభుత్వం కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్లకు సృజనను, మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్లకు వినయ్ కృష్ణారెడ్డిని అదనపు కమిషనర్లుగా నియమించింది. వారు ప్రస్తుత కమిషనర్ ఆర్వీ.కర్ణన్ ఆధ్వర్యంలో.. కొత్త నగరపాలక సంస్థలు ఏర్పాటయ్యే వరకు కేటాయించిన జోన్ల పరిధిలో పరిపాలనను పర్యవేక్షించాల్సి ఉంటుంది. 150 డివిజన్లతో జీహెచ్ఎంసీ: ప్రభుత్వం మొదట మూసీ అవతల ప్రాంతాలతో జీహెచ్ఎంసీ ఏర్పాటుకు యోచించింది. ఆ ప్రాంతాలనుంచి సరైన ఆదాయం ఉండదని, ప్రధాన నగరాన్ని రెండుగా విభజిస్తే రాజకీయంగానూ సమస్యలొస్తాయనే అంశాలు చర్చకు రావడంతో.. స్వల్ప మార్పులతో నూతన నగరపాలక సంస్థలకు తుదిరూపు ఇచ్చినట్లు సమాచారం.

## అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరఫున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## మందులకు కూడా లొంగని డెడ్లీ ఫంగస్... గతంలో కంటే ప్రాణాంతకం!

ఢిల్లీ: భారతీయ పరిశోధకుల నేతృత్వంలో జరిగిన ఓ తాజా అధ్యయనం ఆరోగ్య రంగంలో ఆందోళనకర విషయాలను వెల్లడించింది. డ్రగ్ రెసిస్టెంట్ (మందులకు లొంగని) ఫంగల్ జాతి 'కాండిడా ఆరిస్' ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందని, ఇది గతంలో కంటే ప్రాణాంతకంగా మారుతోందని హెచ్చరించింది. ఢిల్లీలోని వల్లభ్‌భాయ్ పటేల్ చెస్ట్ ఇన్‌స్టిట్యూట్, అమెరికాకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈ ప్రమాదకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 65 లక్షల మందిపై ప్రభావం చూపుతున్నాయని పరిశోధకులు తెలిపారు. దీని తీవ్రత ఎంతలా ఉందంటే.. యాంటీ ఫంగల్ చికిత్స అందించినప్పటికీ మరణాల రేటు 50 శాతానికి పైగా ఉంటోందని పేర్కొన్నారు. ఇది బహుళ ఔషధాలను తట్టుకునే శక్తిని కలిగి ఉండటం వైద్యులను కలవరపెడుతోంది. కాండిడా ఆరిస్ మానవ చర్మంపై ఎక్కువ కాలం జీవించి ఉండగలదని, అక్కడి నుంచి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుందని నిపుణులు వివరించారు.

## జనవరి 1 నుంచి అమలుకానున్న ఆర్థిక మార్పులివే..!

ఢిల్లీ: మరో రెండు రోజుల్లో 2025 సంవత్సరం ముగిసి, 2026 కొత్త సంవత్సరం ప్రారంభం కాబోతోంది. జనవరి 1 నుంచి సామాన్యుడి జేబుపై, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలపై, రైతుల సంక్షేమ పథకాలపై ప్రభావం చూపే అనేక కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. బ్యాంకింగ్, పన్ను విధానాలు, గ్యాస్ ధరలు వంటి అంశాల్లో వస్తున్న ఈ మార్పులను ప్రజలు గమనించాల్సి ఉంది.ప్రధానంగా పాన్-ఆధార్ అనుసంధానం అత్యంత కీలకం కానుంది. ఇప్పటికీ వీటిని లింక్ చేయని వారి బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ అయ్యే ప్రమాదం ఉంది. బ్యాంకింగ్ సేవలు, పన్ను రిఫండ్లు నిలిచిపోకుండా ఉండాలంటే తక్షణం ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సిందే. ఇక, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్తగా, 2025 డిసెంబర్ 31తో 7వ వేతన సంఘం గడువు ముగియనుండటంతో జనవరి 1 నుంచి 8వ వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ఉద్యోగులు, పెన్షనర్ల వేతనాల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి.బ్యాంకింగ్ రంగంలో మరో ప్రధాన మార్పు క్రెడిట్ స్కోర్ అప్డేట్. ఇప్పటివరకు 15 రోజులకోసారి జరిగే ఈ ప్రక్రియ, ఇకపై ప్రతి వారం జరగనుంది. దీనివల్ల లోన్ రీపేమెంట్లలో ఏ చిన్న జాప్యం జరిగినా వెంటనే క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం పడుతుంది. పీఎం కిసాన్ పథకంలో కొత్తగా చేరే రైతులకు 'ఫార్మర్ ఐడీ' తప్పనిసరి చేశారు. జనవరి 1 నుంచి కొత్త దరఖాస్తుదారులు ఈ డిజిటల్ ఐడీ ద్వారానే రూ.6,000 సాయం పొందేందుకు అర్హత సాధిస్తారు.వీటితో పాటు 2026 జనవరి నుంచి వచ్చే కొత్త ఐటీఆర్ ఫారాల్లో బ్యాంకింగ్, ఖర్చుల వివరాలు ప్రీ-ఫిల్ అయి రానున్నాయి. అలాగే, ప్రతి నెల మొదటి తేదీన జరిగే ఎల్‌పీజీ, విమాన ఇంధన ధరల సవరణ కూడా జరగనుంది. డిజిటల్ మోసాలను అరికట్టేందుకు యూపీఐ లావాదేవీలు, సిమ్ వెరిఫికేషన్ నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నారు. ఆర్బీఐ కొత్త నిబంధనల ప్రకారం కో-లెండింగ్ విధానంలోనూ మార్పులు రానున్నాయి.

## భారత్-పాక్ ఉద్రిక్తతలను మేమే తగ్గించాం.. చైనా సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తర్వాత ఇప్పుడు చైనా కూడా భారత్-పాకిస్థాన్ మధ్య శాంతి స్థాపన క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను (ఆపరేషన్ సిందూర్) తగ్గించడంలో తాము మధ్యవర్తిత్వం వహించామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజింగ్‌లో జరిగిన అంతర్జాతీయ సంబంధాల సదస్సులో ఆయన మాట్లాడుతూ.. మయన్మార్, ఇరాన్ అణు సమస్యలతో పాటు భారత్-పాక్ ఉద్రిక్తతలను కూడా చైనా చొరవతోనే పరిష్కరించామని పేర్కొన్నారు. "మేము నిష్పక్షపాతంగా వ్యవహరించి, సమస్య మూలాలను అడ్రస్ చేశాం" అని వాంగ్ యీ చెప్పుకొచ్చారు. అయితే, భారత్ మాత్రం మూడో పక్షం జోక్యాన్ని ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంది. మే 7న ప్రారంభమైన సైనిక ఘర్షణలు మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ మధ్య జరిగిన ఫోన్ చర్చల ద్వారానే సద్దుమణిగాయని న్యూఢిల్లీ స్పష్టం చేసింది. ఇందులో ఇతర దేశాల ప్రమేయం ఏమీ లేదని భారత విదేశాంగ శాఖ గతంలోనే స్పష్టం చేసింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఒకవైపు శాంతి గురించి మాట్లాడుతున్న చైనా.. మరోవైపు ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు భారీగా సైనిక సాయం అందించింది. పాక్ ఆయుధాల్లో 81 శాతం చైనా నుంచే వెళుతున్నాయి. శత్రువును దెబ్బకొట్టేందుకు పాక్‌ను ఒక ఆయుధంగా చైనా వాడుకుందని భారత ఆర్మీ అధికారులు విమర్శించారు. మరోవైపు భారత్‌తో సంబంధాలు మెరుగుపడుతున్నాయని వాంగ్ యీ వ్యాఖ్యానించారు. ఆగస్టులో టియాంజిన్‌లో జరిగిన ఎస్సీవో సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే అమెరికా సుంకాల యుద్ధం ప్రపంచ వాణిజ్యాన్ని దెబ్బతీస్తోందని, అయినప్పటికీ అమెరికాతో చర్చల ద్వారా ముందుకు వెళతామని ఆయన పేర్కొన్నారు.

## కౌశలంతో 2026లో ఉద్యోగమస్తు

అమరావతి: మీరు ఇంజినీరింగ్ పూర్తిచేసి జాబ్ కోసం చూస్తున్నారా? అయితే మీకోసం ఒక గుడ్ న్యూస్. వచ్చే నాలుగు నెలల్లో మీకు జాబ్ వచ్చే అవకాశం ఉంది. మీరు చేసుకోవాల్సింది జస్ట్ రిజిస్ట్రేషన్ మాత్రమే. ఇలా చేస్తే ప్రైవేటు కంపెనీలు తమ అవసరాలకు సరిపడా స్కిల్స్ ఉన్నవారిని అందులోంచి ఎంపిక చేసుకుంటాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనికోసం కౌశలం పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. మరి ఇందులో ఎలా రిజిస్టర్ కావాలో ఇక్కడ తెలుసుకోండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిగ్రీలను పూర్తిచేసిన వారు, ఇంజినీరింగ్ పూర్తిచేసిన వారు, నిరుద్యోగులు, ఒకవేళ ఉద్యోగం చేస్తున్నా.. అర్హతకు తగని వృత్తిలో ఉన్నవారిని ఏపీ ఐటీ శాఖ గుర్తించింది. వీరందరూ కలిసి 24 లక్షల మంది ఉన్నారు. ఈ వివరాలన్నీ ఆర్టీజీఎస్‌లోని డేటాలేక్ ద్వారా సేకరించి, క్షేత్రస్థాయిలో అధికారులు ఇప్పటికే పరిశీలించారు. వీరితో పాటు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను కూడా ఒకే వేదిక మీదకు తీసుకవచ్చారు. ఇందుకోసం అర్హతలను బట్టి అభ్యర్థులు, కంపెనీలు, జాబ్ అగ్రిగేటర్లకు వారధిలా 'కౌశలం' పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. కౌశలం పోర్టల్ లో ఉద్యోగాలు కల్పించే కంపెనీలు, నైపుణ్య శిక్షణ ఇచ్చే సంస్థలు, టెస్టింగ్ ఏజెన్సీలు, అభ్యర్థులు ఉంటారు. దీని కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

అందరికి లాగిన్ ఐడీ..

పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసిన వారికి ఒక లాగిన్ ఐడీని కల్పిస్తారు. లాగిన్ కాగానే మీ వివరాలు పూర్తిగా ఇవాల్సి ఉంటుంది. అభ్యర్థుల టాలెంట్ ను జాబ్స్ ఇచ్చే సంస్థలకు అందించేలా ఒక ఎగ్జామ్ పెడతారు. వాటిలో వచ్చిన పర్సెంటేజ్ ఆధారంగా మీకు గ్రేడింగ్ ఇస్తారు. మీ గ్రేడ్ ఆధారంగా కంపెనీలు మీకు ప్రాధాన్యత ఇవ్వాలా లేదా అనేది నిర్ణయించుకుంటాయి. దీని ద్వారా మీకు ఏ రంగంలో ఉద్యోగాలు రావొచ్చు? దానికి కావాల్సిన నైపుణ్యాలేంటి? ఇందుకోసం ఎలాంటి సర్టిఫికెట్ కోర్సులు చేయాలి? తదితర వివరాలు ఆయా వ్యక్తుల ఇన్‌బాక్స్‌లో కనిపిస్తాయి.

## 22ఏ జాబితా నుంచి 5 రకాల భూముల తొలగింపు

భూ యజమానులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ నూతన సంవత్సరం సందర్భంగా తీపి కబురు అందించింది. రాష్ట్రంలో వివాదాస్పదంగా ఉన్న 22A జాబితా నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది.ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త ఏడాదిలో తన తొలి సంతకాన్ని ఈ ఫైలు పైనే చేశారు. ముఖ్యంగా సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రైవేట్ పట్టా భూములను ఈ నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించడం ద్వారా లక్షలాది మంది రైతులకు, భూ యజమానులకు పెద్ద ఉపశమనం లభించనున్నట్లు తెలుస్తుంది.ఈ నూతన విధానం ప్రకారం.. ప్రైవేట్ పట్టా భూములను 22%ూ% జాబితా నుంచి తొలగించేందుకు అధికారులు సుమోటోగా (ఎవరు దరఖాస్తు చేసుకున్న లేదా దరఖాస్తు లేకపోయినా అధికారికంగా) చర్యలు చేపట్టనున్నారు. ప్రస్తుతం 5 రకాల భూములపై స్పష్టతనిచ్చిన ప్రభుత్వం, మిగిలిన 4 రకాల భూముల విషయంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ చర్చించి తదుపరి నిర?యం తీసుకోనుంది. ప్రభుత్వ నిర?యంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ లో ఉన్న అడ్డంకులు తొలగిపోయి, భూములపై యజమానులకు పూర్తి హక్కులు దక్కనున్నాయి

## ఇతరులకు ఆట టీఆర్ఎస్‌కు ధర్మం

ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు.

## జపాన్‌ను వెనక్కి నెట్టిన భారత్.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే!

ఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ వేదికపై సరికొత్త రికార్డు సృష్టించింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ప్రస్తుతం భారత స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) విలువ 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలపై విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇదే జోరు కొనసాగితే 2030 నాటికి జర్మనీని కూడా అధిగమించి.. అమెరికా, చైనాల తర్వాత మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలుస్తుందని తెలిపింది. దశాబ్దం చివరి నాటికి భారత జీడీపీ 7.3 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని పదిలపరుచుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రియల్ జీడీపీ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. అంతకుముందు త్రైమాసికంలో ఇది 7.8 శాతంగా ఉండగా, ఇప్పుడు మరింత వేగం పుంజుకుంది. గడచిన ఆరు త్రైమాసికాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు కావడం విశేషం. ప్రపంచ వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తట్టుకుని నిలబడిందని ప్రభుత్వం పేర్కొంది. దేశీయంగా ప్రైవేట్ వినియోగం గణనీయంగా పెరగడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని తెలిపింది. భారత ఎకానమీపై మూడీస్, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థలు సానుకూలత వ్యక్తం చేశాయి. వినియోగదారుల డిమాండ్ బలంగా ఉందంటూ 'ఫిచ్' రేటింగ్స్ సంస్థ 2026 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాను 7.4 శాతానికి పెంచగా, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) 2025 అంచనాను 7.2 శాతానికి సవరించింది. మరోవైపు దేశంలో ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని, నిరుద్యోగ రేటు తగ్గుముఖం పట్టిందని గణాంకాలు చెబుతున్నాయి. ఎగుమతులు మెరుగుపడటంతో పాటు వాణిజ్య రంగానికి రుణాల పంపిణీ బాగుండటం ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తోంది.

## స్టీల్ దిగుమతులపై భారత్ టారిఫ్‌లు

ఢిల్లీ: చైనా విషయంలో భారత్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. చైనా నుంచి వచ్చే ఉక్కు(స్టీల్) ఉత్పత్తులపై భారత్ సుంకాలు విధించింది. మూడేళ్ల పాటు ఈ సుంకాలు కొనసాగుతాయని భారత్ స్పష్టం చేసింది. అయితే, చైనా నుండి వచ్చే ఎగుమతుల పెరుగుదలను నియంత్రించే లక్ష్యంతో భారత్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. చైనా నుండి వచ్చే ఎగుమతుల పెరుగుదలను నియంత్రించే లక్ష్యంతో(సేఫ్ గార్డు డ్యూటీ) భారత్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఇందులో భాగంగా భారత్.. చైనాపై మొదటి సంవత్సరంలో సుంకాన్ని 12 శాతంగా నిర్ణయించగా.. రెండో సంవత్సరంలో 11.5 శాతానికి తగ్గించనున్నారు. అలాగే, మూడో సంవత్సరంలో 11%కి తగ్గిస్తున్నట్టు మంగళవారం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, ప్రపంచంలో రెండో అతిపెద్ద ముడి ఉక్కు ఉత్పత్తిదారు అయిన భారత్.. చైనా నుండి తక్కువ ధరకే ఉక్కు దిగుమతులను చేసుకుంటోంది. దీంతో, పెద్ద మొత్తంలో చైనా నుంచి ఉక్కు వస్తున్న కారణంగా దేశీయ ఉక్కు తయారీదారులపై ఒత్తిడి పెరిగింది. పైగా చైనా నుంచి వస్తున్న స్టీల్ నాసిరకంగా ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా.. చౌక దిగుమతులు, నాసిరకం ఉత్పత్తుల కారణంగా దేశీయ ఉక్కు పరిశ్రమ దెబ్బతినకూడదని మంత్రిత్వ శాఖ పదేపదే చెబుతోంది. ఇటీవల, ఆకస్మికంగా దిగుమతుల్లో గణనీయమైన పెరుగుదల ఉండటం దేశీయ కంపెనీలపై ప్రభావం చూపించింది. దీంతో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్ మూడేళ్ల సుంకాన్ని సిఫార్సు చేసింది. ఈ క్రమంలో సుంకాలను విధించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైంది. కాగా, ఇండియన్ స్టెయిన్‌లెస్ స్టీల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఈ సమస్యను ముందుగానే ఎత్తి చూపింది. ఆగస్టు 2025లో చౌక ఉక్కు దిగుమతులపై యాంటీ-డంపింగ్ సుంకాలను విధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్‌కు ఒక పిటిషన్ దాఖలు చేసింది.

## 2 వారాల్లో 3వ హత్య

ఢాకా: మొహమ్మద్ యూనుస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వ ఏలుబడిలో హిందువులకు రక్షణ కరువైందన్న వాదనలకు మరింత బలం చేకూరేలా మరో హిందువు హత్యోదంతం తాజాగా వెలుగుచూసింది. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు మెమిన్‌సింగ్ జిల్లాలోని మెహ్రాబారీ ప్రాంతంలోని సుల్తానా స్వెట్టర్స్ లిమిటెడ్ వస్త్ర పరిశ్రమ వద్ద సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే 42 ఏళ్ల బజేంద్ర బిశ్వాస్ హత్యకు గురయ్యారు. తోటి సెక్యూరిటీ గార్డ్ అయిన 29 ఏళ్ల నోమన్ మియా తన సర్వీస్ షాట్‌గన్‌తో కాల్చింపాడు. అయితే ఉద్దేశపూర్వకంగా అతడిని హత్యచేయలేదని మియా చెప్పారు. "పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ సరదాగా గన్‌ను బిశ్వాస్ వైపు గురిపెట్టా. వేలు పొరపాటున ట్రిగ్గర్‌కు తగిలి గన్ పేలింది. దీంతో బుల్లెట్ గాయంతో అతడు కూలబడితే వెంటనే భలూకా ఉపజిల్లా ఆస్పత్రిలో చేర్పించాం"అని మియా వివరించారు. అయితే విషయం తెల్సి పోలీసులు వెంటనే మియాను అరెస్ట్‌చేశారు. ఉద్దేశపూర్వకంగానే హత్యచేశాడని విపక్ష పార్టీలు, హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశాన్ని వీడాక బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు ఎక్కువయ్యాయి. దైవదూషణ ఆరోపణలపై డిసెంబర్ 18న ఫ్యాక్టరీ కార్మికుడైన హిందువు దీపూ చంద్రదాస్‌ను స్థానికులు కొట్టిచంపారు. బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ అమృత్ మొండల్ అనే మరో హిందువునూ చంపేశారు.

## తెలంగాణలో 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. సుమారు 14 వేల స్టయిపెండరీ క్యాడెట్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఇతర యూనిఫామ్ సర్వీసుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. డీజీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నాయని, నూతన సంవత్సర కానుకగా అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు మూడు విడతలుగా (2016, 2018, 2022) పోలీసు నియామకాలు జరిగాయి. అయితే 2023 నుంచి రిక్రూట్‌మెంట్‌లో జాప్యం జరుగుతుండటంతో ప్రభుత్వంపై నిరుద్యోగులు ఒత్తిడి తెస్తున్నారు. లక్షలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోతుందన్న ఆందోళనలో ఉన్న తరుణంలో డీజీపీ ప్రకటన వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. శాఖలో ఏటా పదవీ విరమణలు చేస్తున్న వారి సంఖ్య పెరుగుతుండటం, కొత్తగా సిబ్బంది తోడవకపోవడంతో ప్రస్తుతం ఉన్న పోలీసులపై పనిభారం రెట్టింపైంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు ఇస్తేనే సిబ్బంది సంఖ్య సమతుల్యంగా ఉంటుందని పోలీసు సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సిబ్బంది కొరతను అధిగమించి, క్షేత్రస్థాయిలో పనితీరును మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఇకపై వాదనలకు 'టైం' లిమిట్!

న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. కోర్టుల్లో కేసుల విచారణ సమయంలో న్యాయవాదులు గంటల తరబడి వాదనలు వినిపించే సంప్రదాయానికి స్వస్తి పలకనుంది. కోర్టు విలువైన సమయాన్ని ఆదా చేయడంతో పాటు, సామాన్యుడికి సత్వర న్యాయం అందించే దిశగా సుప్రీంకోర్టు సరికొత్త విధానాన్ని (ఎస్ఓపీ) అమల్లోకి తెచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశాల మేరకు కీలక సర్క్యులర్ జారీ అయింది. దీని ప్రకారం.. ఇకపై న్యాయవాదులు తమ వాదనలను నిర్ణీత సమయంలోపే ముగించాల్సి ఉంటుంది. ముందస్తు ప్రణాళిక వల్ల రోజుకు ఎక్కువ కేసులను విచారించే వీలుంటుందని, తద్వారా పెండింగ్ భారం తగ్గి సత్వర న్యాయం సాధ్యమవుతుందని సుప్రీంకోర్టు భావిస్తోంది. కొత్త నిబంధనలు ఇవే..

1. ముందుగానే టైం చెప్పాలి:

కేసు విచారణకు హాజరయ్యే సీనియర్ న్యాయవాదులు తాము వాదనలు వినిపించడానికి ఎంత సమయం తీసుకుంటారో ముందే స్పష్టం చేయాలి. విచారణ తేదీకి కనీసం ఒక రోజు ముందుగా సుప్రీంకోర్టు ఆన్‌లైన్ అప్పియరెన్స్ పోర్టల్ ద్వారా ఈ వివరాలను నమోదు చేయాలి.

2. ఐదు పేజీల నోట్స్ తప్పనిసరి:

కేవలం మౌఖిక వాదనలే కాకుండా.. విచారణకు మూడు రోజుల ముందే న్యాయవాదులు తమ వాదనలకు సంబంధించిన సంక్షిప్త లిఖితపూర్వక నోట్స్ సమర్పించాలి. ఇది ఐదు పేజీలకు మించకూడదు. అడ్వకేట్ ఆన్ రికార్డ్ ద్వారా గానీ, నోడల్ కౌన్సిల్ ద్వారా గానీ వీటిని ఫైల్ చేయాలి. అలాగే ప్రతివాదులకు కూడా ఈ కాపీని అందజేయాలి.

3. గడువులోపే ముగించాలి:

తాము ముందుగా నిర్ణయించుకున్న లేదా కోర్టు కేటాయించిన సమయంలోపే లాయర్లు తమ వాదనలను కచ్చితంగా ముగించాలి. అనవసర సాగదీతకు తావివ్వకుండా చూడాలి.

## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్‌గా భారత్

ఢిల్లీ: గత 11 ఏళ్లలో భారతదేశం మౌలిక సదుపాయాల కల్పనలో, ముఖ్యంగా జాతీయ రహదారుల విస్తరణలో సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల పొడవు 1,46,560 కిలోమీటర్లకు చేరడంతో, అమెరికా తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారత్ అవతరించింది. 2014లో 91,287 కిలోమీటర్లుగా ఉన్న జాతీయ రహదారులు, 2025 నాటికి ఏకంగా 61 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం అమెరికా జాతీయ రహదారుల నెట్ వర్క్ విషయంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ముఖ్యంగా భారత్ మాల పరియోజన వంటి పథకాల ద్వారా భారత్ లో హైవేల రూపురేఖలు మారిపోయాయి. 2014లో కేవలం 93 కిలోమీటర్లుగా ఉన్న యాక్సెస్-కంట్రోల్డ్ హైస్పీడ్ కారిడార్లు, ఎక్స్‌ప్రెస్ వేలు ప్రస్తుతం 3,052 కిలోమీటర్లకు పెరిగాయి. అలాగే నాలుగు లేన్ల రహదారులు 18 వేల కిలోమీటర్ల నుంచి 43,512 కిలోమీటర్లకు రెట్టింపయ్యాయి. రాబోయే మూడేళ్లలో మరో రూ.8.3 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. సామాన్య ప్రజలకు ఊరటనిచ్చేలా భద్రతా ప్రమాణాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రోడ్డు ప్రమాద బాధితులకు 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ స్కీమ్' ద్వారా రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే ప్రమాద సమయంలో సాయం చేసే వారికి (గుడ్ సమారిటన్) ఇచ్చే పారితోషికాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచారు. రవాణా రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు 2026 జనవరిలో పబ్లిక్ ఇన్విట్ ను తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు.

అఖండ భూమి

శుక్రవారం 02- 01 - 2026

# నూతన సంవత్సర లో ప్రతి ఒక్కరూ క్రీస్తును తెలుసుకుని సుఖ సంతోషాలతో ఉండాలి.

క్రీస్తు సంఘము డైరెక్టర్ చాట్ల గంగయ్య



**పెద్ద దోర్నాల జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు దోర్నాల పట్టణంలో భారత్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న టౌన్ క్రీస్తు సంఘము బిల్డింగ్ నందు నూతన సంవత్సర కృతజ్ఞత ప్రార్థన కూడిక ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో క్రీస్తు సంఘము డైరెక్టర్ సువార్తికులు చాట్ల గంగయ్య వాక్య పరిచర్య చేశారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి చంద్ర శేఖర్ పంపిన కేక్ ను కట్టింగ్ చేసి విశ్వసులు అందరూ పంచుకుని ఎంఎల్ఏ కొరకు కుటుంబం కొరకు అందరూ ప్రార్థన చేసిరి, అనంతరం క్రీస్తు సంఘము క్రొత్త సంవత్సర క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పులుకూరి యోహాను ఒంగోలు ప్రకాష్ రావు సువార్తికులు చాట్ల రాజు బేతం యోహాను భూదాల సుబ్బయ్య బోయలపల్లి ఏసయ్య దర్శనం ఏలియా పులుకూరి కోటేష్ పులుకురి జయరావు రాజేష్ బెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2026 వ నూతన సంవత్సరం అందరికి సంతోషం నింపాలి

– మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి....



**నందికొట్కూరు జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** 2026 వ నూతన సంవత్సరం అందరి కుటుంబాలలో సంతోషం నింపాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం కర్నూలు బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగృహంలో 2026 వ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల, పాణ్యం, శ్రీశైలం, నందికొట్కూరు, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో గజ మాలలు, అందమైన పూల బొక్కేలు, వివిధ రకాల పండ్లతో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో పయనించాలని, సీఎం చంద్రబాబుతో రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని, ఈ ఏడాది అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల ఇంట అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

జగ్గంపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు







**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండటంతో జగ్గంపేటలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెలోఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొత్త కొండబాబు తదితరుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, పలువురు అధికారులు, పలు సంఘాలు, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. టిడిపి యువనేత వెలిశెట్టి బుజ్జి పుట్టినరోజు సందర్భంగా జీను మణిబాబు జగ్గంపేట గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈ సంవత్సరం అంతా ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, టిడిపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇమంది శంకరరావు 65 వ జయంతి.






**యానం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** మాజీ మేనేజింగ్ డైరెక్టర్ సి.ఇ.ఓ ఐ.ఎఫ్.సి.ఐ లిమిటెడ్ ఇమంది శంకరరావు 65 వ జయంతి సందర్భంగా యానం పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో భావనా- ఎళీళీషి ఆలయంలో కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన ఆయన అభిమానులు ఒగ్గు భవనా ఎళీళీషి, ఆదిమూలం కృష?, అయ్యంకుల సత్తిబాబు, ఆదిమూలం శ్రీను, చంద్రు శ్రీనివాస్, ఉజ్జూరి సీతారత్నం, నేమాల వెంకటలక్ష్మి, ఒగ్గు సుజాత,ఉజ్జూరి సత్యకుమార్,

**తీడ ఏడుకొండలు**

తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇమంది శంకరరావు అభిమానులు యానం వృద్ధాశ్రమంలో అన్నదానము,ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగులకు పండ్లు- బిస్కెట్లు పంపిణీ చేశారు.ఆయన అభిమాని ఒగ్గు భావన ఎళీళీషి మాట్లాడుతూ ఇమంది శంకరరావు 31-12-1960 విశాఖపట్నంలో జన్మించారని,1974లో సెయింట్ అలోసియన్ స్కూల్ లో ప్రాథమిక విద్యను మరియు సెకండరీ విద్యను వి.టి కళాశాలలో మెట్రి క్యులేషన్ ను అభ్యసించారని, 1974-76లో ఇంటర్మీడియట్ చేయడానికి ప్రతిష్టాత్మకమైన ఏ.వి.ఎన్ కళాశాలకు ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీపై ఆసక్తి కలిగి అంధ్రా యూనివర్సిటీ లోని ప్రఖ్యాత కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరిగ్ లో స్పెషలైజేషన్ తో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ చేశారని ఈ సందర్భంగా ఒగ్గు భావనాఎళీళీషి తెలిపారు.

# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ ,జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని బీబీపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా నాయకులు అబ్రబోయిన స్వామి కలిశారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, శాంతి సౌభాగ్యాలు నెలకొని, ప్రతి ఇంట్లో వెలుగులు వెల్లివిరియాలని ప్రార్థించారు. కొత్త ఏడాది ఆశలు, లక్ష్యాలు నెరవేరేలా ముందుకు సాగాలని పిలుపునిస్తూ, ప్రజల శ్రేయస్సే తమ రాజకీయ లక్ష్యమని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి, జనసేన శ్రేణులు







**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అధికారులు విచ్చేశారు. విచ్చేసిన వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖ బుల్లి రాజు మాట్లాడుతూఆశలు, ఆకాంక్షల నడుమ ప్రజలు 2026వ సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. అని అన్నారు. గడియారంలో అర్ధరాత్రి 12 గంటలు కనిపించగానే బాణసంచా వెలుగులు, కేరింతలతో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. అని యువత కేక్‌లు కట్ చేసి, నృత్యాలతో హోరెత్తించారు. మరోవైపు, వైకుంఠ ఏకాదశి కూడా కలిసిరావడంతో వేలాది మంది భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలతో కొత్త ఏడాదిని ప్రారంభించారు. అని రేఖ బుల్లి రాజు అన్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు నియోజవర్గంలోని కూటమి నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే 2026వ సంవత్సరంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపూడి చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల లీడర్ మోకాలీల మరియు పలువురు పనివేళల్లో విధులు నిర్వహించకుండా టిఫిన్ హెూటల్, మార్కెట్లలో ఉన్న వైనం






**యానం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి ప్రభుత్వ ఆరోగ్యశాఖ ద్వారా యానం నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్లు ప్రభుత్వ పనివేళల్లో విధులు నిర్వహించకుండా మార్కెట్లలో-టీ షాపులలో-టిఫిన్ హెూటళ్లలో ఉంటూ విధులు నిర్వహించకుండా ఉంటున్న వైనం. వివరాలలోకి వెళితే ఆశావర్కర్లు యానం నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్యవ్యవస్థకు మధ్య వారధిగా పనిచేసే శిక్షణ పొందిన మహిళా ఆరోగ్యకార్యకర్తలు, వీరు ప్రజలకు ఆరోగ్యం- పారిశుభ్రత-పోషకాహారం గురించి అవగాహనకల్పించి తల్లి-శిశుసంరక్షణ- టీకాలు- ప్రభుత్వ పథకాలు అందేలా చూసి వాలంటీర్లుగా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ పనిచేసి వారియొక్క విధులు నిర్వర్తించాలి..దీనికి భిన్నంగా ఆశావర్కర్ల లీడర్ మోకాలీల మంగళవారం సుమారు 10 మంది ఆశా వర్కర్లతో ఉదయం సుమారు 10 గంటలకు యానం మార్కెట్లో వస్తువులు కొనుగోలు చేయడం జరుగుతుంది..ఆశా వర్కర్లు ప్రభుత్వ పని వేళ్ళల్లో విధులు నిర్వహించకుండా మార్కెట్లో ఉండడం చూసిన పలువురు ఆశావర్కర్ల పై సంబంధిత అధికారిని

**గ్రామీణ ఆరోగ్య సందర్శకురాలు**

(లేడీ హెల్త్ విజిటర్) బడుగు శశికళ కు తెలుపగా వీరిపై ప్రతీసారి పలు ఫిర్యాదులు వస్తున్నాయని నేనేమి చేయలేకపోతున్నానని మీరు ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేసుకోండని జవాబు ఇవ్వడం జరిగినదని పలువురు ప్రజలు తెలిపారు..గతంలో ఆశావర్కర్లను మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృషా?రావు ద్వారా ఈవృత్తులలో నియమించబడ్డారని మల్లాడి అండ చూసుకొని వీరు విధులు నిర్వహించకుండా ఉంటున్నారని,ఆశా వర్కరు మోకా లీలను విధులలో ఉండవలసిన మీరు హెూటల్లో మీరు ఎందుకు ఉన్నారని పలువురు ప్రజలు ఆమెను అడగగా నేను ఎక్కడుంటే నీకెందుకు నీమీద షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల సంబంధించిన వేధింపుల(ఎస్సీ-ఎస్టీ కేసు)పెడతానని అన్న సందర్భే ఉన్నదని పలువురు తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం నిర?యించిన సమయపాలన పాటించకుండా ఇలా మార్కెట్లలో,టీ స్టాల్, హెూటల్లో ఉంటున్న ఆశావర్కర్ల లీడర్ మోకా లీలపై మరియు ఆమెతో ఉన్న పలువురి ఆశావర్కర్ల పైన సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులు మరియు ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యానాం ప్రాంత ప్రజలు కోరారు.

# గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అందరూ సుఖశాంతులతో ఉండాలి

– లోయపల్లి శ్రీనివాసరావు సర్పంచి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** నూతన సంవత్సరంలో మనుషులు సుఖ సంతోషాలతో జీవించాలని, మానవత్వం విలువలు ఎరిగి మనిషిని మనిషి గౌరవించే పరిస్థితులు కలిగి, మనుషులు ఒకరినొకరు ప్రేమ సంతోషాలతో సహవాసం కలిగి జీవించాలని గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ మేనేజింగ్ ట్రస్టీ పాస్టర్ శ్రీనివాస్ సాప అన్నారు. సంగమేశ్వర్ గ్రామంలో గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోయపల్లి శ్రీనివాసరావు సంగమేశ్వర్ గ్రామ నూతన సర్పంచు పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. ప్రజలందరు ఈ నూతన సంవత్సరమూలోఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలన్నారు. గత అనుభవాలను మననం చేసుకుంటూ పాతవి వదిలి నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో నూతన విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని, ఆలయ బాలయ్ తీసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాప పవిత్ర, కమలా మోహన్ రెడ్డి, రిబ్కా రాజు, కీర్తన ప్రేమ్ కుమార్, మరియమ్మ మార్కు, పున్నమ్మ రాజయ్య, సంతోష నర్సిలు, కరుణమ్మ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ఈడీ సోదాలు.. ఢిల్లీలో రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల ఆభరణాలు స్వాధీనం...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న హర్యానాకు చెందిన ఇంద్రజిత్ సింగ్ యాదవ్ ప్రస్తుతం పరారీలో ఉన్న ఇంద్రజిత్ సింగ్ యాదవ్ సన్నిహితుడి నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ నగదు, ఆభరణాలు, రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలు స్వాధీనం మనీలాండరింగ్ కేసులో భాగంగా ఢిల్లీలోని ఓ నివాసంలో ఈడీ అధికారులు జరిపిన సోదాల్లో సుమారు రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, అలాగే రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక సూట్‌కేసులోనే రూ.8.80 కోట్ల విలువైన బంగారం, వజ్రాభరణాలను గుర్తించారు. హర్యానాకు చెందిన ఇంద్రజిత్ సింగ్ యాదవ్ పలు మనీలాండరింగ్ కేసుల్లో నిందితుడు. యూఏఈ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇతను ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని అతని సన్నిహితుడు అమన్ కుమార్ నివాసంలో సోదాలు నిర్వహించగా, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు, ఆస్తి పత్రాలు లభ్యమయ్యాయని ఈడీ అధికారి ఒకరు తెలిపారు. ఇంద్రజిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని వెల్లడించారు. దోపిడీ, ఫైనాన్షియర్ల కోసం సెటిల్‌మెంట్లు, బెదిరింపు చర్యలకు సంబంధించి హర్యానా, ఉత్తర ప్రదేశ్ పోలీసులు అతనిపై 14కు పైగా ఎఫ్ఐఆర్‌లు, ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేశారని తెలిపారు.

# జిపిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు




**యర్రగొండపాలెం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** జిపిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం మండలం గుర్రపుసాల గ్రామంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు జరిగినాయి.ఈ సందర్భంగా గ్రామంలో స్టూడెంట్స్ అందరికీ ఆటల పోటీలు కబడ్డీ రన్నింగ్ మ్యూజికల్ చెయర్స్ నిర్వహించారు. గెలిచిన వారందరికీ గుర్రపుసాల గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులు ఇచ్చారు.ముఖ్య అతిథిగా స్థానిక పాస్టర్ పీటర్సన్ ఆహ్వానించారు. పీటర్సన్ మాట్లాడుతూ, జీవితంలో ఏం సాధించాలన్నా అది కేవలం చదువుతోనే సాధ్యం అని అన్నారు.తరువాత జిపిఎస్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గుర్రపుసాల గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులకు వివరించారు. వాటిని మనమే పరిష్కరించుకోవచ్చని చెప్పారు.చివరిగా గుర్రపుసాల గ్రామ ప్రజలందరికీ జిపిఎస్ ఫౌండేషన్ తరపున ప్రతి ఇంటికి రెండు మొక్కలను పంపిణీ చేశారు. చిన్నపిల్లలతో డ్యాన్స్‌లు, స్కిట్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు మరియు సంఘస్తులు జిపిఎస్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# బొలుసులపాలెంలో స్థానిక నాయకుల ముఖ్య సమావేశం







**చెరుకుపల్లి జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి మండలం లోని బొలుసుల పాలెం గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా కూటమి శ్రేణుల సమావేశం,కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో ఎప్పటికైనా తగిన గౌరవమైన స్థానాలను కల్పిస్తాయని బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజర్ సెక్రెటరీ మల్లాది రామకృష? అన్నారు మరియు కొనకాల రవికిరణ్ డి సీ చైర్మన్ ఎం ఆర్ కే మూర్తి ఆధర్యంలో కూటమి నాయకులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మల్లాది రామకృష? మాట్లాడుతూ 20 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే మండల పార్టీ అధ్యక్ష పదవి వరించిందని నాలుగు సార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా పార్టీ కోసం కృషి చేశానన్నారు పార్టీ కోసం చేసిన కృషిని గుర్తించి బాపట్ల పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజరీ సెక్రటరీగా మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ కేటాయించడం జరిగిందన్నారు పదవుల కోసం పాకులాడకుండా పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ కూడా తగిన గుర్తింపును ఇస్తుంది అనడానికి తనే ఒక ఉదాహరణ అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు కొందరు కార్యకర్తలు పార్టీ అధికారంలోకి వస్తే ఒకరకంగా పార్టీ అధికారంలో లేకపోతే మరొక రకంగా నడుచుకోవడం సమాజం కాదని హితవు పలికారు తన కేటాయించిన పదవికి తన శక్తి వంచన కృషి చేస్తానని బాపట్ల పార్లమెంటరీ ఆఫీసర్ సెక్రటరీ ఆరేపల్లి నాగ పార్వతి అన్నారు తమకు పదవుల కేటాయించినందుకు మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ కి సోదరుడు అనగాని శివప్రసాద్ కి ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మల్లాది రామకృష? ఆరేపల్లి నాగ పార్వతి లను మరియు పట్టణ అధ్యక్షులు సొంటి సుబ్బయ్యను కొనకాల రవికిరణ్ ఎమ్ఆర్కే మూర్తి మోఖ మాటం శ్రీనివాస్ దివి రాంబాబు కందుల వెంకటేశ్వరరావు దివి శ్రీనివాసరావు గోగినేని వసుధ మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు దృశ్యాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కావూరు ఆరుంబాక చెరుకుపల్లి గుల్లపల్లి నడింపల్లి గూడవల్లి కనగాల బలుసుల పాలెం చుట్టుపక్కల ప్రాంతాల నుండి పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అఖండ భూమి

శుక్రవారం 02- 01 - 2026

## తుగ్గలి లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



**తుగ్గలి జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి స్వగృహమునందు న్యూ ఇయర్ వేడుకలు నాయకులు, మహిళా కార్యకర్తలు, నాయకురాళ్లు పాల్గొని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలో మహిళా సోదరీమణులు భారీ సంఖ్యలో పాల్గొని పూలమాలలతో వారిని సత్కరించారు.

## ఎమ్మెల్యేకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి యూత్ లీడర్

రాంపురం తెలుగు యువత నాయకులు అశోక్.



**తుగ్గలి జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** 2026 నూతన సంవత్సరం సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు కి తుగ్గలి తెలుగు యువత నాయకులు రాంపురం అశోక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శాంబాబు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయుష ఆరోగ్యాలతో ప్రజల పట్ల ప్రేమ కలిగి జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్న నివాసంలో నూతన సంవత్సర సందడి: శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సీఎం రమేష్, పలువురు ప్రముఖులు



**నర్సీపట్నం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా గౌరవ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి నివాసం గురువారం ఉదయం నుండి జనసంద్రంగా మారింది. 2026 ఆగమనాన్ని పురస్కరించుకుని స్పీకర్ గారికి శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు, అధికారులు తరలివచ్చారు. ?ముఖ్యంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు (%వీూ%) సి.ఎం. రమేష్ గారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్పీకర్ గారికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురు నేతలు కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు.?మరోవైపు, ఉదయం నుంచే వివిధ శాఖలకు చెందిన అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు స్పీకర్ నివాసానికి చేరుకున్నారు. వీరిలో అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, జడ్పీటీసీ రమణమ్మతో పాటు, అధికారులైన జడ్పీ సీఈవో నారాయణమూర్తి, ఆర్డీవో వి.వి. రమణ, డీఎస్పీ శ్రీనివాసరావు, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు తదితరులు స్పీకర్ గారిని కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.?కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమాన నేత ఆశీస్సులు తీసుకున్నారు. సందర్శకుల రాకతో స్పీకర్ నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. వచ్చిన వారందరినీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు చిరునవ్వుతో పలకరిస్తూ, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**నాతవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, జనసేన పార్టీ ఆవిరాహేనికి ప్రతీకగా జనసేన జెండా రంగుల్లో కేక్‌ను కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పార్టీ శ్రేణులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత. నూతన సంవత్సరం ప్రజాసేవకు మరింత శక్తినివ్వాలన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేనను మరింత బలోపేతం చేస్తామన్నారు. యువత, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మైత్రి క్రీడా మైదానంలో ఆటలను ఆడు పిల్లలను పరిశీలించిన జిల్లా క్రీడలు అధికారి పూజారి శైలజ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల ఫారెస్ట్ గ్రౌండ్ నందు ఏర్పర్చిన పోలీస్ మైత్రి క్రీడ మైదానమునందు వెయిట్ లిఫ్టింగ్ లో భారతదేశం తరపున ఒలింపిక్స్ లో పాల్గొన్న వరల్డ్ ఛాంపియన్ జిల్లా క్రీడల అధికారి పూజారి శైలజ బుధవారం హాజరై పిల్లలు క్రీడల ఆడు స్థలమును పరిశీలించి వారిని మరింతగా ప్రోత్సహించాలని ఆమె అన్నారు నాతవరంలో కోచింగ్ క్యాంపు జరుగుతున్న సందర్భముగా పూజారి శైలజ విజిట్ చేసి త్వరలో హర్యానా రాష్ట్రంలో జరగబోవు జాతీయ సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ ఛాంపియన్ లో జనవరి 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున బాగా ఆడి ప్రతిభ చూపి జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు పతకం తీసుకురావాలని ఆమె అన్నారు నేను కూడా క్రీడా కోటాలోనే ఉద్యోగం సాధించానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ నాతవరం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ నాతవరం మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు సామర్ల రామారావు గ్రామ పెద్దలు యువత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి నిత్యన్నదానానికి 1,01,116 రూపాయలు విరాళం....

**డోన్ ప్రతినిధి జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్టానికి తత్వమసి అయ్యప్ప స్వామి దేవాలయం అన్నదానానికి కీర్తిశేషులు కరెంటు నారాయణ ధర్మపత్ని లక్ష్మీదేవి వారి కుమారులు మేకల అశోక్ కుమార్ ధర్మపత్ని వెంకటలక్ష్మి కూతురు కీర్తి లావణ్య అక్షరాలా 1,01,116 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు వైస్ ప్రెసిడెంట్ ప్రజా వైద్యశాల మల్లికార్జున స్వామి,ట్రెజరీ ప్రకాశ్ స్వామి, నార్ల ప్రకాష్ స్వామి గార్లకు అందజేయడం జరిగింది.

## నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డికి పోలీస్ శాఖ శుభాకాంక్షలు



**నందికొట్కూరు జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** 2026 నూతన సంవత్సరాన్ని సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం ఆత్మకూరు డీఎస్పీ కార్యాలయ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది అందరూ కలిసి అల్లూరు గ్రామంలో నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డిని, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్యని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది , ప్రజా భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## గాంధీభవన్లో సామాజిక నాయకులను సన్మానించిన ప్రముఖ విద్య వేత్తలు









**హైదరాబాద్ జనవరి 1. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని గాంధీభవన్ వేదికగా గర్వం, ప్రేరణను నింపే ఓ విశేష సందర్భంగా గురువారం నాడు జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సామాజిక అధ్యక్షులు జనప వెంకట్ రాజం, ఎఫ్టిఐఐ (పూణేలో) శిక్షణ పొందిన ప్రముఖ సినీ దర్శకులు, భారత్ తరపున ఆస్కార్ ఫిలిం అకాడమీ అవార్డ్స్ బ్యూరి కమిటీ సభ్యులు ప్రొఫెసర్ జి సుదర్శన రావు లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు అవడం విశేషం. సమాజ సేవలో విశేష కృషిచేసిన ప్రముఖులను వారు సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నివాసి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సామాజిక సేవకులు, గల్ఫ్ గయా వ్యవస్థాపకులు, ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషాతో పాటు తెలంగాణకు చెందిన డాక్టర్ సయ్యద్ సమీనా పర్వీన్ లను ఘనంగా సన్మానించారు. డాక్టర్ సమీనా పర్వీన్ పేరు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ ఎక్సెన్స్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజానికి అందించిన విశేష సేవలు, సాధించిన ఆదరణ, విజయాలకు గుర్తింపుగా ఈ సత్కర కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ షేక్ చాంద్ పాషా సామాజిక సంక్షేమం, సమాజాభివృద్ధి, గల్ఫ్ గయాం ద్వారా ఎన్ఆర్ఐ సమన్వయమంటి రంగాల్లో చేసిన నిరంతర సేవలతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వెనకబడిన అణగారిన వర్గాల జీవితాల్లో ఆయన చేసిన సేవల ద్వారా అనేకమందికి ఆశాజ్యోతి అయ్యాయి అని నిర్వహకులు చెప్పారు. డాక్టర్ సయ్యదా సమీనా పర్వీన్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా అంకితభావంతో పనిచేసే విద్యావేత్తగా, కవయిత్రిగా, రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. విద్య, సాహిత్యం, సామాజిక మార్పు పట్ల ఆమె చూపిన నిబద్ధతను గుర్తించి వరల్డ్ ఎక్సెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించడం ద్వారా ఆమె చేసిన సేవలకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఆమె కృషి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, పాఠకులు, సామాజిక వర్గాలకు ఎంతగానో ప్రేరణగా పొందాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జనప వెంకట్ రాజం, ప్రొఫెసర్ జి సుదర్శనరావు స్వయంగా వారికి మిఠాయిలు తినిపించి, శాలువాలు కప్పి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా పథంలో 35 వసంతాలు, ఘనంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వివాహ వార్షికోత్సవం





**ఆలమూరు, జనవరి1(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం మండల కేంద్రం ఆలమూరు గ్రామం నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ప్రముఖ పారిశ్రామిక వేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు సేవా మూర్తి డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు దంపతులు 35వ వివాహ వార్షికోత్సవం అభిమానులు మరియు అనుచరుల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి.చల్లా ఫాలోవర్స్ భారీ కేక్ ఏర్పాటు చేసి, ఆయన దంపతుల చేత కట్ చేయించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ, అభిమానులు ఆయనను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.కొమ్మిశెట్టి శ్రీను ఆధ్వర్యం లో కేక్ కటింగ్, గజమాల సత్కారము, భారీ బాణసంచా తో జరగగా.. ఈ వేడుకకు భారీ సంఖ్యలో చల్లా అభిమానులు, స్థానిక నాయకులు మరియు ప్రముఖులు హాజరై డాక్టర్ చల్లా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండి, మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. తన సేవా ప్రయాణంలో తోడుగా నిలిచిన కుటుంబ సభ్యులకు మరియు తనపై ఎనలేని ప్రేమను కురిపిస్తున్న అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరంపాలెం లో రాష్ట్ర డైరెక్టర్ పోతుల మోహనరావు వద్ద నూతన సంవత్సరం జోష్







ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తల రాకతో కోలాహలంగా సింగరం పాలెం గ్రామం ...

నియోజకవర్గ ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోతుల మోహనరావు...

కూటమి సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలంతా మద్దతు పలకాలి... మోహనరావు

**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా సింగరంపాలెం మోహనరావు స్వగృహంలో గురువారం రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు వెల్లువలా తరలివచ్చి మోహనరావును కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోతుల మోహన రావు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సంతోషాన్ని అందించాలని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ సాగిస్తున్న పాలనకు ప్రజలంతా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. జగ్గంపేట నియోజకవర్గంలో అభివృద్ధి బాటలోప్రయాణించాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అవినీతి సున్నా స్థాయికి తీసుకురావాలి

కలెక్టర్ స్నేహ శబరిష్ సందేశం....



**హనుమకొండ జనవరి 1. (అఖండభూమి న్యూస్):** అవినీతి సొమ్ముతో సంతోషం ఉండదని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ స్పష్టమైన సందేశాన్ని తెలిపారు. ఉన్నదాంట్లో సంతృప్తి నేర్చుకోండని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ ఉద్యోగులకు స్పష్టమైన, కఠినమైన హెచ్చరికలను జారీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా జ్వాల, లోక్సత్తా సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టర్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నిర్వహించిన అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆ ఆమె తొలి సంతకం చేసి, అవినీతి పాల్పడుతూ అధికారికంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనల కంటే అధికంగా ఇస్తుందని అన్నారు. అయినప్పటికీ అధికారులు లంచాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అవినీతితో ఎంత సంపాదించిన శాంతి, సంతోషం ఇవ్వదని అన్నారు. సీసీ కెమెరాల అమలు, పారదర్శక పాలనలతో అవినీతిని నియంత్రిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుకూలంగా సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జ్వాల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, లోక్సత్తా వరంగల్ గుమ్మడి జిల్లా అధ్యక్షులు సుంకర ప్రశాంత్ మాట్లాడుతూ స్వాతంత్రానికి దశాబ్దాలు గడిచిన అవినీతి తగ్గకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. సరేనా క్యాలెండర్లలో అంకెలు మారుతున్నాయి కానీ ప్రభుత్వ శాఖలలో లంచాల సంస్కృతి ఇంకా మారలేదని ఆరోపించారు. అవినీతిపరులకు శిక్షపడేలా పౌరులను చైతన్యవంతం చేస్తామని అన్నారు. నిజాయితీగల ఉత్తమ అధికారులను ప్రతి ఏడా సన్మానిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ ఎన్ రవి, ఎల్బీ కాలేజీ ఎన్సిసి అధికారి కెప్టెన్ ముంద్రాటి సదానందం, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్, లోక్సత్తా, జ్వాలా సభ్యులు బుర్రి కృష?మూర్తి, పొట్లపల్లి వీరభద్రరావు, కామిడి సతీష్ రెడ్డి, బుద్ధ సురేష్, శశిధర్ రెడ్డి, శంకుమార్, ఎన్సిసి, ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.... జిల్లా కలెక్టర్ స్నేహ శబరి స్నేహితులతో హనుమకొండలో నిజాయితీకి బలమైన ముద్ర పడింది. ఇది మాటలకే పరిమితం కాకుండా, చర్యలతో అమలయ్యే అవినీతి వ్యతిరేక సంకల్పం అని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పారు అని పలువురు అన్నారు....



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జై శ్రీమన్నారాయణ బృందం సహస్ర పారాయణం....



**రాజపేట జనవరి 1. (అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్రనామ పారాయణం గురువారం నాడు గావించారు. ఈ సందర్భంగా ఏకరూప చీరలు ధరించిన భక్తబృందం మహిళలు రెండు గంటల పాటు సామూహిక పారాయణం ఆలయంలో నిర్వహించిన అనంతరం శ్రీ స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ వంశపారపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ దాస్, రామేశ్వర్ దాసులు వారికి స్వామి వారి ఆశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, భోగ లత, పెంట రజిత, చామకూర అరుణ, రంగ లక్ష్మి, అనిత, పరమేశ్వరి, పుష్ప, నంగునూరు జగదాంబ, నాళ్ల పద్మ, బెజగం రాజేశ్వరి, స్వప్న, ఉప్పల స్వప్న, బల్ల వరలక్ష్మి, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# సిపిఐ జీపు జాతను జయప్రదం చేయండి



**బెల్లంపల్లి జనవరి 01(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బోయపల్లిలో గురువారం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సీ పి ఐ తాండూర్ మండల కార్యకదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ..ఈ సమావేశంలో తాండూర్ మండలంలోని ఐబి చౌరస్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 3న ప్రతి గ్రామంలో జీపు జాత సందర్శిస్తుందని ఈ జాతకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ మిట్టపల్లి వెంకటస్వామి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూరి?మ,సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ లు హాజరవుతారని,జనవరి 10న రామక ృషా?పూర్ లో బహిరంగ సభ ఉంటుందని అలాగే ఖమ్మంలో జనవరి 18న సుమారుగా 5 లక్షల మంది తో జరిగే బహిరంగ సభ ఉంటుందని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని భారత గడ్డపై సిపిఐ 100 చరిత్ర అని భారతదేశానికి సంపూర? స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న సిపిఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో ఆవిర్భవించిన తరువాతనే మొట్టమొదటిగా సిపిఐ డిమాండ్ చేసిందని,ఆ దిశగా పోరాడిన చరిత్ర సిపిఐది అని,భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రాంతంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి నటువంటి పార్టీ సిపిఐ అని,స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం భూ సంస్కారణాలు అమలు కోసం,పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా. తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడీలను బద్దలు కొట్టి పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం. వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని జనవరి 18న ఖమ్మం వేదికగా జరిగే 40 దేశాల నుండి కమ్యూనిస్టు నాయకులు హాజరవుతున్నారని ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలి పోతుందని సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి, ఎలిగేటి భీమేష్ సిపిఐ బోయపల్లి గ్రామ కార్యదర్శి,కొండ సాయికుమార్ సిపిఐ చంద్రపల్లి గ్రామ కార్యదర్శి,కంబాల చందు, గజ్జల వెంకన్న,కాల్వ రాగులయ్య, అంగల మల్లేష్,నాయిని లక్ష్మయ్య,ఎడ్ల బాపు, మేకల భీమేష్,బోరే భీమేష్, కమ్మరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

# దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలు





**బెల్లంపల్లి జనవరి 01(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని డా. బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి గోమాస రాజం అధ్యక్షతన 208వ భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం అయన మాట్లాడుతూ బహుజన భారత మూలవసులు మహర్ సైనికులు విజయగాదె భీమా కోరేగావ్ యుద్ధం అని అన్నారు.ఛత్రపతి శివాజీ సామ్రాజ్యంలోని సైన్యంలో మంగ్ లు,మహర్ లు,చమర్ లు సైనికులుగా ఉండే వారు ఛత్రపతి శివాజీ తదనంతరం మరాఠా పిశ్వా బ్రాహ్మణులు తమ సైన్యంలో మంగ్ లు, మహర్ లు,చమర్ లను మనుధర్మ శాస్త్రం ప్రకారం వర? వ్యవస్థను ఏర్పాటు చేసి మనుషులను నాలుగు భాగాలుగా విడదీసి శూద్రులుగా అతి శూద్రులుగా విభజించి సైన్యం నుండి తొలగించి ఉరుకు దూరంగా తరిమివేసి పశువులకన్నీ హీనంగా చూసేవారని అన్నారు.అదే సమయంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు మన దేశం మీదికి మరాఠా పిశ్వా బ్రాహ్మణుల పైన దండయాత్రకు వచ్చిన వారు ఈ మహర్ సైనికుల వద్దకు వచ్చి మా తరపున యుద్ధం చేయవలసిందిగా కోరరన్నారు. కానీ మన దేశంతో యుద్ధం చేయడం ఇష్టం లేని మహర్ సైనికులు మరాఠా పిశ్వా బ్రాహ్మణుల రాజు అయిన రెండవ బాజీరావు ను కలిసి మీరు మా మీద పెట్టిన ఆంక్షలను ఎత్తి వేస్తే మేము మీ తరపున యుద్ధం చేస్తాం అని చెప్పడంతో మీరు మా తరపున యుద్ధం చేసిన చేయక పోయిన మేము గెలిసిన ఒడిన మీ మీద విధించిన ఆంక్షలను వెంట్రుక వాసి కూడా ఎత్తి వేయడం జరుగదని అనడంతో,ఆత్మ గౌరవం దెబ్బతిన్న మహర్ సైనికులు ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున మరాఠా పిశ్వా బ్రాహ్మణులపై యుద్ధం చేయడం జరిగినది కేవలం 500 మంది మహర్ సైనికులు ఉండగా మరాఠా పిశ్వా బ్రాహ్మణుల సైనికులు 28000 వేల మందితో ఉన్న మరాఠా పిశ్వా బ్రాహ్మణుల సైన్యంను చూసి భయపడిన ఈస్ట్ ఇండియా ఇప్పుడు యుద్ధం వద్దు తర్వాత సైన్యాన్ని సమకూర్చుకొని యుద్ధం చేద్దాం అంటే చరిత్రలో మనకంటూ ఒక పేజీ ఉండాలి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మన ఆత్మ గౌరవానికి బ్రాహ్మణ ఆధిపత్యానికి జరుగుతున్న యుద్ధం అని మన చివరి రక్తం బొట్టు ఉన్నంత వరకు పోరాడండి అని మహర్ సైన్యాధ్యక్షుడు సిద్ధినాగ్ పిలుపునివ్వడంతో 1818 జనవరి 01న భీమా నది ఒడ్డున భీకర పోరాటం చేసి మరాఠా పిశ్వా బ్రాహ్మణుల సైనికులను ఉచ కొత్త కాగా వారి రక్తం భీమా నదిలో ఏరులై పరిందన్నారు.ఈ యుద్ధంలో రెండవ బాజీరావు కొడుకు తలనరికి రెండవ బాజీరావుకు పంపగా అతను తన కొడుకు తలచూసి పిచ్చిపట్టినట్టు అరుస్తూ యుద్ధభూమి నుండి పారిపోయాడు,ఆ యుద్ధంలో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న మహర్ సైనికులు ఈ యుద్ధం లో 22 మంది వీరమరణం చెందారు.వారికి గుర్తుగా 1923లో భీమా నది ఒడ్డున ఒక స్మారక స్థూపాన్ని నిర్మించడం జరిగింది. ఈ స్మారక స్థూపాన్ని 1927 జనవరి 01 తేదీన డా.బీఆర్ అంబేద్కర్ సందర్శించి ఈ వీరుల వీరగాథను ప్రపంచానికి తెలియజేసి ఈ స్మారక స్థూపాన్ని ప్రతి సంవత్సరం జనవరి 01 తేదీన క్రమం తప్పకుండా వెళ్ళేవారు డా. బీఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగింపుగా ఈ భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## గవర్నర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి....



**హైదరాబాద్ జనవరి 1. (అఖండభూమి న్యూస్):** ఆంగ్ల నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని గురువారం నాడు హైదరాబాదులోని లోకభవన్లో గవర్నర్ జీషు?దేవ్ వర్మను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు....

## జనవరి 3న సోమేశ్వర ఆలయ మహా ప్రదక్షణ

భక్తులు అధిక సంఖ్యలో హాజరవ్వాలి....



**ఆలేరు జనవరి 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని ప్రాచీన దేవాలయం అయిన శ్రీ చండికాంబిక సమేత సోమేశ్వర ఆలయ మహా ప్రదక్షణ కార్యక్రమం జనవరి 3న ఆరుద్ర నక్షత్రం, పౌర?మి సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పురోహితులు తెలిపారు. ఈ మహా ప్రదక్షణ కార్యక్రమానికి ఆలయ సమీపంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి క ృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు....

## ముఖ్యమంత్రికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల....



**ఆలేరు జనవరి 1.(అఖండభూమి న్యూస్):** ఆంగ్ల నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని గురువారం నాడు హైదరాబాదులోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివ ృద్ధి కోసం నిరంతరం క ృషి చేస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర 2026లో అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు....

## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు




**గుండాల జనవరి 1. (అఖండభూమి న్యూస్):** 2026 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోదరుడు, సైదాపూర్ మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ యాదవ్ లతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలు కప్పి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## నూతన సంవత్సర శుభాకాంక్షలుకు ర్యాలీగా తరలి వెళ్లిన కుమారస్వామి యూత్



**చెరుకుపల్లి, జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు, జనవరి ఒకటో తేదీన మంత్రివర్యులు అనగానే సత్యప్రసాద్ , సోదరుడు అనగాని శివప్రసాద్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు చెరుకుపల్లి మండలం నుండి ర్యాలీగా తరలి వెళ్లారు. సీనియర్ నాయకులు పూషడపు కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని ఆరంబాక అపార్ట్మెంట్ వద్ద నుండి మోటార్ సైకిళ్ళు ,కార్లతో కార్యకర్తల వెంట రేపల్లె వెళ్లారు. పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్ ని గజమాలతో కుమారస్వామి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం విధేయతగా ఎల్లప్పుడూ పనిచేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో చెన్నకేశ శ్రీనివాసరావు ,ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, మతి శ్రీనివాసరావు, కోటయ్య, నాగల పున్నారావు,శంకర్, వీరంకి శివ, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవావ్యాపార రంగాల్లో విశేష కృషి చేస్తున్న గుజ్జుల గౌరీశ్వర నాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



సిపిఐ (ఎంఎల్) బరేషన్ పార్టీ. నందికొట్కూరు..

**నందికొట్కూరు జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త, %వీ/ం%. శ్రీ లక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, నందికొట్కూరు ఎరువుల వ్యాపార సంస్థ అధినేత శ్రీ గుజ్జుల గౌరీశ్వర నాయుడుకి మరియు ఆయన సతీమణి శ్రీమతి గుజ్జుల రామేశ్వరమ్మకి నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని వారి స్వగ ృహంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా సి.పి.ఐ. (ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు, తాలూకా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు కలిసి గుజ్జుల దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార రంగంలోనే కాకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో కూడా మరింత పురోగతి సాధించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ప్రజా వైద్యశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని, అలాగే పలువురు ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు టి. నరసింహులు, కాటేపోగు సామన్న, బి. రామక ృష?, డి. సోమప్ప, నల్లబోయ మధు, షికారీ మధు, మహిళా సంఘం నాయకురాలు ఎస్. బేబీ, ఎస్. ముత్తుజాబి, పి. మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం మండలంలో అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు





**శంఖవరం, జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలంలోని గ్రామాల్లో నూతన సంవత్సరం ఆరంభం కావడంతో చిన్నలు, పెద్దలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా గడిపారు. మండల కేంద్రం శంఖవరంలో ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ గ ృహం వద్ద ఏర్పాటు చేసిన నూతన సంవత్సరవేడుకల్లో కూటమి నేతలు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కత్తిపూడిలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ గ ృహం వద్ద, నెల్లిపూడిలో ప్రత్తిపాడు మార్కెట్ కమిటి అధ్యక్షురాలు బద్ధి మణి రామారావు, టిడిపి అధికారి ప్రతినిధి బద్ధి రమణ గ ృహం వద్ద, కత్తిపూడిలో జెడి కన్వెన్షన్ లో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త మేడిశెట్టి సూర్య కిరణ్, నూతన సంవత్సర వేడుకల్లో శంఖవరం మండలంలోని గ్రామాల నుండి భారీ ఎత్తున టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. శంఖవరంలో మండల పరిషత్ అధ్యక్షుడు పర్వత రాజబాబు గ ృహంలోనూ ఏర్పాటు చేసిన వేడుకల్లో అధికారులు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందన్నారు. ఈ నూతన సంవత్సరం 2026లో కూడా దేశాన్ని, రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి పథంలో తీసుకెళుతుందని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుని కోరుకున్నట్లు సురేష్ పేర్కొన్నారు.

## ఆలేరును కమ్మేసిన పొగ మంచు....



**ఆలేరు జనవరి 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పరిసర ప్రాంతంలో గురువారం ఉదయం 11:30 గంటల వరకు భారీగా పొగ మంచు కమ్మేసింది. దీంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. తమ వాహనాలకు ఉన్న లైట్లను వేసుకొని మరీ వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా ఆలేరు సీఐ యాలాద్రి మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలను జాగ్రత్తగా నడిపి, గమ్యాలకు క్షేమంగా చేరాలని సూచించారు.....

## మదర్ డైరీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**హయత్ నగర్ జనవరి 1. (అఖండభూమి న్యూస్):** 2026 ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా హైదరాబాదులోని హయత్ నగర్ లో గల మదర్ డైరీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి హాజరై కేకును కట్ చేసి, పాడి రైతులకు, డైరీ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్తుల అమ్మకం ద్వారా భవిష్యత్తులో సంస్థ మనగల ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్డిడిపి తో ఒప్పందం కుదిరితే పాడి రైతులకు, ఉద్యోగులకు మేలు జరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం తాను వరకు ప్రయత్నాలను కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. తన ప్రయత్నాలకు ఉద్యోగులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరీ ఎండి క ృష?, డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## క్యాలెండర్ను ఆవిష్కరించిన సిఐ యాలాద్రి



**ఆలేరు జనవరి 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టిఏఎస్సిఎ) ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం నాడు ఆలేరు సిఐ యాలాద్రి ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డాక్టర్ ఒగ్గ క్రిష్టఫర్, మండల అధ్యక్షులు సిహెచ్ మల్లయ్య, నాయకులు రాంనర్సయ్య, వల్లాల మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు....

## సీఐ యాలాద్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మార్క్....





**పాలేరు జనవరి 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిఐ యాలాద్రి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ను కాంగ్రెస్ నాయకులు వానరాశి మార్క్ గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు....

## ముఖ్యమంత్రిని కలిసిన ఉపేందర్ రెడ్డి



**ఆలేరు జనవరి 1. (అఖండభూమి న్యూస్):** 2026 ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని గురువారం నాడు హైదరాబాదులోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి, శాలువాలతో సన్మానించి, నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందుతుందని అన్నారు. 2026 సంవత్సరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రజల మండలాలను పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.....

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన బిజెపి నాయకులు



**రాజపేట జనవరి 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బంధువుల గ్రామానికి చెందిన మర్ల లక్ష్మి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యం రాజు ఆధ్వర్యంలో గురువారం నాడు మరల లక్ష్మీ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ లక్ష్మి పెద్దకర్మ సందర్భంగా బియ్యాన్ని అందించి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్ల శ్రీను, ఉప్పరి సిద్దులు, మర్ల రమేష్, బండ ఆంజనేయులు, బల్దే కనకయ్య, మర్ల సమ్మయ్య, అయిలి మల్లయ్య, బాల్దే కరుణాకర్, మర్ల సంపత్, లక్ష్మి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఆరుట్ల పోరాట వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి పిలుపు...












**ఆలేరు జనవరి 1. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి ఆరుట్ల కమలాదేవి చూపించిన పోరాట వారసత్వాన్ని నేటి తరం వారికి అందించాల్సిన బాధ్యత గ్రామ ప్రజలతో పాటు కమ్యూనిస్టు, అభ్యుదయ వాదులపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆరుట్ల కమలాదేవి వర్ధంతి సందర్భంగా ఆరుట్ల దంపతుల స్మారక విగ్రహాలకు ఆయన పార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అగ్గి కనకై నైజాం నవాబులను తరిమికొట్టి, అనంతరం జరిగిన ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో విజయం సాధించిన ఆరుట్ల కమలాదేవి తొలి ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికై, ఆలేరు నియోజకవర్గంలో పాటు నాటి రాష్ట్ర అభివ ృద్ధి కోసం అనేక సూచనలు, సలహాలు ప్రభుత్వానికి అందించి, ప్రతిపక్ష నాయకుల పాత్రను చాటి చెప్పారని అన్నారు. ఆరుట్ల కమలాదేవి ఆశయాలను, పోరాట వారసత్వాన్ని పొడికి పుచ్చుకొని, నేటి పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ జయమ్మ, ఉప సర్పంచ్ విజయేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఐలయ్యలు మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు





**శంఖవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి లో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుండి భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు అభిమానులు గజమాల, బొకేలు, శాలువా వేసి ఘనంగా సత్కరించి గిరిబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముద్రగడ పద్మనాభం, గిరిబాబు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలు మాపై చూపిస్తున్న అభిమానానికి మీకు ఎప్పుడు మేము రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, వాసిరెడ్డి భాస్కర్ బాబు, కాకి నాని, రామిశెట్టి నాని, లింగంపల్లి శివకుమార్, జలిగంపల ప్రభాకర్రావు, సుంకర రాంబాబు, బదిరెడ్డి గోవింద్, గొల్లపల్లి కాశి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ



**ఆలమూరు, జనవరి1(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన ఆలమూరులో వృద్ధులకు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు.బుధవారం నూతన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరగా సునీల్ మాట్లాడుతూ పేదవారికి, ఆపన్నులకు అండగా నిలవడమే నూతన సంవత్సర స్ఫూర్తి అని అన్నారు.దీంతో పలువురు నాయకులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు.

## పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాలజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌరు.చరితవెంకట రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్... గంజాయి. నాగముని....



**నందికొట్కూరు జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత వెంకటరెడ్డికి మరియు యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డికి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరములోకూడా మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించి సుఖ సంతోషాలతో ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు. అనంతరం టిడిపి నాయకులకు పురుషోత్తం రెడ్డి,ప్రభాకర్ నాగిరెడ్డి, తదితరులకు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికి ఒకరు తెలియజేయడం జరిగింది. అనంతరం మిత్రులు, శ్రేయోభిలాషులు, అధికారులు, వచ్చి ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి .నాగమునికి నూతన సంవత్సరం సందరరేగా ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఆయన కూడా భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున,శానిటరీ ఇన్స్పెక్టర్ కర్నూల్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాముడు, బైరాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు రవికుమార్, ఎంజాయ్ క ృష?డు, దానమయ్య, చంద్రశేఖర్, ఉమాపతి రిటైర్డ్ ఎస్సై ప్రసాద్, అభిమానులు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రాజమహేంద్రవరంలో ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభ వేడుకలు

బీజేపీ శాసనమండలి ఫ్లోర్ లీడర్, మరియు ఎం. ఎల్. సి. శ్రీ సోము వీర్రాజు మరియు ముఖ్య అతిథిగా బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ ప్రెసిడెంట్ శ్రీ పీక్కి నాగేంద్ర.

**రాజమహేంద్రవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు స్థానిక మద్దురి అన్నపూర?య్య పార్క్, జండా పంజా రోడ్ జంక్షన్ నందు , శివ బిర్యానీ ఎదుట, రాజమండ్రి నందు నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభ సందరరేగా బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ కన్వీనర్ పడాల నాగరాజు గారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం నకు విశిష్ట అతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, బీజేపీ శాసనమండలి ఫ్లోర్ లీడర్, మరియు ఎం. ఎల్. సి. శ్రీ సోము వీర్రాజు గారు మరియు ముఖ్య అతిథిగా బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ ప్రెసిడెంట్ శ్రీ పీక్కి నాగేంద్ర గారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు వీర్రాజు గారు కేక్ కట్ చేసి కార్యకర్తలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, తదుపరి దేశంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పట్ల ఆకర్షితులైన పలుగురు యువత నూతన సంవత్సరం సందరరేగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారు సమక్షంలో పార్టీలో చేరారు, నాగేంద్ర గారు యువతను కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు

## కిక్కిరిసిన అభిమానుల కోలా హలంలో " మేడా " నూతన సంవత్సర వేడుకలు..

2026 – నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో అర్పిసి అధినేత మేడా శ్రీనివాస్ ను పార్టి సెక్యులర్స్ , అభినందనలు , శ్రేయోభిలాషులు పూల మాలలతో ముంచేత్తి వారి ఆనందాలను చాటుకున్నారు .







**రాజమహేంద్రవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా జర్నలిస్ట్ మిత్రులు , కార్మికులు , యువతీ యువకులు అనేకమంది ప్రముఖులు మేడా శ్రీనివాస్ ను కలసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు . మేడా నిత్య సేవలను , ఆయన దాత్రుత్వాన్ని , భాదితుల పక్షాన అడగా నిలిచే మేడా ధైర్య సాహసాలను పలువురు కొనియాడారు . మేడా శ్రీనివాస్ కు రాజకీయాల్లో అత్యున్నత స్థానం రాసిపెట్టి వుందని , భవిష్యత్ రాజకీయ చరిత్రలో మేడా శ్రీనివాస్ ప్రముఖ పాత్ర పోషిస్తారని , కొత్త చరిత్రలో మేడా శ్రీనివాస్ కు చారిత్రిక స్థానం లిఖింప భడుతుందని , మేడా తోనే పేదరికం లేని సంపన్న సమాజాన్ని అన్ని వర్గాల ప్రజలు పొందుతారని అనేకులు , పెద్దలు మేడా శ్రీనివాస్ ఆశీర్వదించారు .. అభినందనలను, పార్టి సెక్యులర్స్ ను, శ్రేయోభిలాషులను, పార్టి శ్రేణులను ఉద్దేశిస్తు తన జీవితం ప్రజలకు, సమాజానికి అంకితం అని మేడా శ్రీనివాస్ ప్రసంగించారు .. ఈ కార్యక్రమంలో పెండ్యాల కామరాజు , కొత్తపల్లి భాస్కర రామం , డి వి రమణ మూర్తి , లంక దుర్గా ప్రసాద్ , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , ఆర్ కే చెట్టి, దుడ్డే త్రినాద్ , గుడ్ల దుర్గా ప్రసాద్ , బసా సోనియా , ఎమ్ డి హుస్సేన్, వాడపల్లి జ్యోతిష్ , ద్వాదశి శ్రీనివాసరావు , సప్పా రాజు, బర్ల సతీష్ , కొల్లి సిమ్మన్న , జక్కా నరేష్ , శిరపరపు రామక ృష?, కొప్పాడ రామరాజు , మట్టా వినోద్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చారిత్రిక రాజమండ్రి పేరును " రాజమండ్రి " గా మార్చి మా ఆత్మగౌరవాన్ని కాపాడండి

2027 – రాజమండ్రి పుష్కరాల సందర్భంగా పేపర్ మిల్లు ను ముందుగా మూసి వేయండి ..

మేడా శ్రీనివాస్, ప్రభుత్వానికి నివేదిక ,

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..



**రాజమహేంద్రవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** అసాంఘిక రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన " రాజమహేంద్రవరం " పేరును " రాజమండ్రి " గా పేరు మార్చి అధికారిక ప్రకటన చేసి ప్రస్తుత రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవానికి బాసటగా నిలవాలని రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు . మీడియా సమావేశంలో మేడా శ్రీనివాస్ మాట్లాడుత ది 23-7-2027 తేదిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమండ్రికి పుష్కరాలు నిర్వహించుటకు ముహూర్తం ఖరారు చేసారు . ఈ దఫా రాజమండ్రి పుష్కరాలు ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళా తరహాలో ప్రపంచ వ్యాప్తంగా 10 కోట్ల మంది భక్తులు హాజరవుతారని ప్రభుత్వ అంచనాలు చెపుతున్నాయన్నారు . 2015 రాజమండ్రి పుష్కరాల్లో జరిగిన పొరపాట్లు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుతో పాటుగా దైవ భక్తి , అనుభవం గల అధికారులను రాజమండ్రి పుష్కరాలకు నియమించాలన్నారు . ప్రపంచంలోనే అత్యంత ప్రాముఖ్యత గల రాజమండ్రి పుష్కరాలకు ప్రభుత్వం ఆరోగ్య భద్రతా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలన్నారు . రాజమండ్రి ప్రజల అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లును పుష్కరాలకు 3 నెలల ముందస్తుగానే మిల్లును మూసేయాలన్నారు . కోట్లాది మంది భక్తులు గోదావరి స్నానాలు ఆచరిస్తారని , మిల్లు ద్వారా విడుదలయ్యే అతి ప్రమాదకర రాసాయనాలు గాలి , నీటి లోను కలుషితమయ్యి భక్తులు ఆరోగ్యాలు క్షీణించే ప్రమాదాలు సంభవిస్తాయని, వాయు కాలుష్యం కూడా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తాయన్నారు . భక్తులు రద్దీ పెరిగే కొద్ది ప్రయాగ్ రాజ్ , కేరళ, కరా?టక లో కొత్త కొత్త వైరస్ లు అక్కడ ప్రజలను భయపెట్టాయని , వైద్యులు సైతం చేతులెత్తెసి ప్రాణ నష్టానికి కారణం అయ్యారన్నారు . అలాటి పరిస్థితులు రాజమండ్రి పుష్కరాల్లో తేలెత్తకుండా ఉండాలంటే ప్రజా ప్రయోజనాల ద ృష్ట్యా పేపర్ మిల్లును ముందుగా మూసి వేసి ప్రజల ఆరోగ్యాలకు ప్రభుత్వం అండగా నిలవాలని , భక్తులు రద్దిని ఉగ్రమూకలు గమనించి అవాంచనీయ విద్రోహ ఘటనలకు కుట్రలు చేసే ప్రమాదం వుందని గమనించాలన్నారు . నిఘా వ్యవస్థలను పూర్తి స్థాయిలో పటిష్ట పరచలన్నారు . 2015 సం.రం. లో జరిగిన రాజమండ్రి పుష్కరాల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి వర్యులు ఆయన తమరు (శ్రీ నారా చంద్రబాబు నాయుడు) అప్పటి అధికారుల సమాచారం మేరకు రాజమండ్రి గా ఉన్నటువంటి పేరును "రాజమహేంద్రవరం" గా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ వేదికగా పేరు మార్చి ప్రకటన చేసారు . నిజానికి ప్రస్తుత రాజమండ్రి అతి పురాతనమైన సాహితీ నగరంగా పేరుంది . కళలకు , దార్మిక సేవలకు , దేశ భక్తి గల యుద్ధ నైపుణ్యాలకు ఎంతగానో పేరు గాంచిన నగరం . యజ్ఞ – యాగలకు పుట్టినిల్లు రాజమండ్రి అని గ్రహించాలి . నన్నయ్య, తిక్కన వంటి ఎందరో కవులు సంచరించిన నేల రాజమండ్రి . రాజ రాజ నరేంద్రుని కాలం కన్నా ముందు 2000 సంవత్సరాల పై భడిన పురాతన గొప్ప చరిత్ర ప్రస్తుత రాజమండ్రి దని , రాజమండ్రి నగరాన్ని ఎవరో ఈనాం గానో , బహుమానం గానో , దయ తోనో ఇచ్చిన నగరం కాదని ప్రభుత్వం పెద్దలు భావించాలి . రాజమండ్రి పేరుకు చివర "వరం" అని చేర్చి రాజమహేంద్రవరం అంటు రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవాన్ని గాయపరచటం అన్యాయమైన చర్య . రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన రాజమహేంద్రవరం కు రాజమండ్రి పురాతన చరిత్రకు ఎట్టి సంబంధం లేదు . కూతురుతో సమానం అయిన కన్న కొడుకు భార్య చిత్రాంగి పై చెడు ద ృషితో మనసు పారేసుకుని సొంత బిడ్డ సారంగుడును హతమార్చిన నీచ చరిత్ర రాజ రాజ నరేంద్రుడు దని , అతని కాలం నాటి కన్నా ముందు కాలం రాజమహేంద్రవరం ను క్షత్రియులు , రాజులు, నవాబులు, మొఘల్లు, నైజాం , డచ్చి వారు , ఆంగ్లేయులు వరకు పాలించిన ఆ నాటి "రాజమండ్రి" " "రాజమందిర్" అను నామాలతో ఎంతో ఘనంగా ప్రసిద్ధి గల నగరం రాజమండ్రి అని అధికారిక వర్గాలు గుర్తించాలి .

ప్రభుత్వానికి కొన్ని సూచనలతో ఒక నివేదిక ను పంపించటం జరిగింది ..

(1) 2027 – రాజమండ్రి పుష్కరాలకు కోట్లాది మంది భక్తుల రద్దిని గమనించి జల వాయు కాలుష్యాల నుండి ప్రజల ఆరోగ్య భద్రతా ద ృష్ట్యా ఏపి పేపర్ మిల్లును 3 నెలలు ముందుగా నిలిపి వేయుటకు తక్షణ ఆదేశాలు జారి చేయాలి .

(2) పటిష్టమైన స్నాన ఘట్టాల నిర్మాణానికి నిపుణుల బ ృందంతో ప్రణాళికలు సిద్ధం చేయాలి .

(3)పుష్కర భద్రతా ఏర్పాట్లు, ఇతర అభివ ృద్ధికి సంబందించి స్థానికులు తోను , ఇతర రాజకీయ పార్టి లతోను ఒక అధికారిక అఖిలపక్ష కమిటీని నియమించాలి .

(4) 2027- రాజమండ్రి పుష్కరాలకు సంబందించి అనుభవజ్ఞులు , దైవభక్తి గల ఉన్నత అధికారులను / అధికారులను నియమించగలరు .

(5) 2027- రాజమండ్రి పుష్కరాలకు సంబందించి ట్రాఫిక్ క్రమ బద్ధికరణకు , వాహన పార్కింగ్ ఏర్పాట్ల కోసం 6 నెలల ముందు నుండి పక్కా ఏర్పాట్లను సిద్దం చేయగలరు .

(6) మెరుగైన ప్రత్యేక పారిశుధ్య ఏర్పాట్లను బాధ్యతతో నిర్వహించగల వైద్య బ ృందాలను ఎంపిక చేసే విధంగా తగు ఏర్పాట్లను అమలు చేయగలరు .(7) ఏ విధమైన ఆపశ ృతులు, ప్రమాదాలు , నేరాలు , కుట్రలకు తావు లేని విధంగా నిరంతరం అదునాతన కెమెరా లతో బాధ్యతలు నిర్వహించగల పర్యవేక్షకులను ముందుగానే ఎంపిక చేసే విధంగా చర్యలు చేపట్టగలరు . మెరుగైన భద్రత గల రవాణా ఏర్పాట్లను పరిశీలించగలరు .

(8) మత పరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా కొన్ని ఉగ్ర శక్తులు భక్తులు , సామాన్య ప్రజలు తినే ఆహారాల్లోను , ఖర్జురపు పండ్ల లోను , నీటి లోను ఒక రకమైన విష ప్రధార్దాలు కలిపి విక్రయిస్తున్నట్టు ప్రయాగ్ రాజ్ కుంభమేళాలో వెలుగులోకి వచ్చిన ఘటనలు రాజమండ్రి పుష్కరాల్లో వెలుగు చూడకుండా ముందస్తు నిఘా చర్యలు చేపట్టగలరు .

(9) భక్తుల రద్దిని గుర్తించి అన్ని స్నాన ఘట్టాలకు ఒకే విధమైన ప్రాధాన్యత వుండే విధంగా ప్రచార సాధన మాధ్యమాలను వినియోగించి భక్తుల మనోభావాలకు దగ్గరగా వుండే విధంగా పిఠాదిపతుల తోను , విజ్ఞులు, పండితులు తోను అధికారిక ప్రచార మాధ్యమాల ద్వారా విస్త ృత ప్రచారాలను ఆధ్యాత్మకంగా చేయించగలరు .

(10) 2015 – రాజమండ్రి పుష్కరాల సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ప్రాగణం వేదికగా రాజమండ్రి పేరును " రాజమహేంద్రవరం " గా మార్చిన ఆనాటి అధికారిక ప్రకటనను రద్దు చేసి గత చరిత్ర అంత ఎంతో వైభవం గాను , వీరొచితంగాను ప్రాచుర్యం పొందిన మా రాజమండ్రి నగరానికి " రాజమండ్రి " " రాజమందిర్ " అను పేర్లలో ఒక నామాన్ని 2027 రాజమండ్రి పుష్కరాల సందర్భంగా అదే ఆర్ట్స్ కాలేజీ వేదిక ద్వారా శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారు అధికారిక ప్రకటన చేసి రాజమండ్రి ప్రజల మనోభావాలకు అనుగుణంగా మన్ననలు పొందగలరని ఆశిస్తున్నాము .

(11) రాజమండ్రి లేక రాజమందిర్ అను పురాతన సాహితీ నగర పేరును ప్రకటన అనంతరం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ నుండి అధికారిక తీర్మానం జరిపించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అధికారికంగా గెజిట్ ప్రకటన అమలు చేయగలరు.

(12) కేరళ – కరా?టక రాష్టాలలో నీటిలో ఒక రకమైన ప్రమాదకర బ్యాక్టిరియా చెవి, ముక్కు రంద్రాల నుండి శరీరాల్లోకి ప్రవేశించి మరణాలకు దారి తీస్తున్న ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది . వైద్యులు సైతం ఈ ప్రమాదకర బ్యాక్టిరియా నుండి కాపాడలేము అంటు చేతులు ఎత్తెస్తున్నారు అని గమనించి తగు ఆరోగ్య భద్రతా ఏర్పాట్లను చేయగలరు.

(13) ఈ మధ్య కాలంలో ఢిల్లీ రెడ్ పోర్ట్ వద్ద కొంతమంది ముష్కరులు జరిపిన కార్ బాంబ్ ఆత్మహుతి దాడిలో జరిగిన కుట్రలను నిశితంగా పరిశీలించి తగు పూర్తి భద్రతా ఏర్పాట్లను 2027 – రాజమండ్రి పుష్కరాల్లో అమలు చేయగలరు .

(14) ఎన్. ఐ. ఏ. వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛతో కూడిన అధికారాలను అప్పగించి భక్తులు , సామాన్య ప్రజల ప్రాణాలకు పూర్తి స్థాయి రక్షణ, భరోసా కల్పించాలన్నారు . ఈ మేరకు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టి నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదికను సమర్పించటం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యాల భద్రత కోసం పేపర్ మిల్లును 3 నెలల ముందుగా నిలిపివేయాలి . రాజమండ్రి ప్రజల మనోభావాలు , ఆత్మగౌరవం కోసం రాజమహేంద్రవరం పేరును " రాజమండ్రి " గా ప్రకటించాలి . ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజల ఆరోగ్యాలకు , రాజమండ్రి ప్రజల మనోభావాలకు , ఆత్మగౌరవానికి భాధ్యత వహించి మేము కోరిన విధంగా పాలనా బాధ్యతలను నిర్వహిచాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు . ఈ విలేఖరుల సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు , కొత్తపల్లి భాస్కర రామం , డి వి రమణమూర్తి , దోషి నిషాంత్ , బర్ల ప్రసాద్ ,ఆర్ కే చెట్టి , ఎమ్ డి హుస్సేన్ , వర్ధనపు శరత్ కుమార్ , దుడ్డే త్రినాద్ , కారుమూరి యుగంధర్ , గుడ్ల దుర్గా ప్రసాద్ , బసా సోనియా , మేడిచర్ల శ్రీనివాసరావు , కొప్పాడ రామరాజు , వాడపల్లి జ్యోతిష్ , ద్వాదశి శ్రీనివాసరావు , కొల్లి సత్యనారాయణ , తదితరులు పాల్గొనియున్నారు.

## కొత్త ఆశలు... కొత్త సంకల్పాలు

- ప్రజా సేవకుడిగా 2026లో మరింత పురోగతి సాధిస్తా
- యువత, మహిళలు, పేదలకు ప్రాధాన్యత
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి కార్యాలయం వద్ద వేడుకగా నూతన సంవత్సర వేడుకలు
- తరలి వచ్చిన వివిధ శాఖల అధికారులు... నగర ప్రముఖులు







**రాజమహేంద్రవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** కొత్త ఆశలు... కొత్త సంకల్పాలతో మనమంతా ముందుకు సాగుదామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక తిలక్ రోడ్డులోని వారి కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా ఆయన మాట్లాడతూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు వివిధ ఆనందాలు – బాధలు ఎదుర్కొని 2026లో కొత్త ఆశలతో అడుగుపెట్టారని, అందరూ వారి రంగాల్లో వ ృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవకుడిగా తాను 2026లో మరింత పురోగతి సాధిస్తామన్నారు. యువత, మహిళలు, పేదలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కొత్త సంవత్సరంలో రాజమహేంద్రవరం నగరంలో రోడ్లు, డ్రైనేజ్, ఆరోగ్యం, యువతకు ఉపాధి తదితర అంశాలపై మరింత ద ృష్టి సారిస్తామన్నారు. 2026లో అందరికి మంచి జరగాలని, వైసీపీ నష్టాలు సరిచేస్తూ అభివ ృద్ధి దిశగా ముందుకు వెళతామన్నారు. గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అనేక నష్టాలు చవిచూసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో, ప్రధాని నరేంద్ర మోడీ మద్దతుతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. రాజమహేంద్రవరం నగరాన్ని సురక్షితమైన, సాంస్క ృతిక హబ్‌గా మలచడానికి క ృషి చేస్తామని, రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. కాగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం పరిధిలోని 42 డివిజన్ల కమిటీలు, ఆలయ కమిటీలు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆర్యాపురం, జాంపేట కో ఆపరేటివ్ పాలక మండలి సభ్యులు, పబ్లిక్ హెల్త్, మెప్మా, ఛాంబర్, హోమియోపతి డాక్టర్స్, ఆర్టీసీ కాలనీ పెద్దలు, ఆర్పీలు, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్, అక్షర శ్రీ యాజమాన్యం, మున్సిపల్ కాంట్రాక్టర్లు, శిష్టకర? సేవా సమితి, ఏపీటిఎఫ్, నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం, ఇంజినీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, ఎక్సైజ్ శాఖ అధికారులు, లా అండ్ ఆర్డ్ పోలీసులు, బ్రహ్మ కుమారీలు, వామపక్షాలు, చందా సత్రం ఈవో, లీగల్ సెల్, ఎస్ఎల్ఎఫ్, ఏపీఎస్‌బిసిఎల్, అల్యూమినియం అసోసియేషన్, రాడ్ బెండిరగ్ యూనియన్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపక %--% అధ్యాపకేతర సిబ్బంది, డిఐ దిలీప్, ఎస్సీ సెల్, డిఎఫ్ఓ శాఖ అధికారులు, సిబ్బంది, సినిమా కళాకారులు, రుడా, ఏపీఈపీడిసిఎల్ అధికారులు, సిబ్బంది, ట్రాఫిక్, రైతు బజార్, సోమాలమ్మ ఆలయం, రెవెన్యూ, పోలీస్, సెప్టిక్ ట్యాంక్ యూనియన్, డీటిఓ, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ, దేవీచౌక్ వర్తక కమిటీ సభ్యులు, నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు, పేపర్ మిల్లు కో అపరేటివ్ సొసైటీ, రజక సేవా సంఘం, నాళం వారి సత్రం సభ్యులు, వాటర్ సప్లై యూనియన్, టాక్సీ ఓనర్స్ అసోసియేషన్, తోపుడు బండ్లు తదితర యూనియన్, అసోసియేషన్ సభ్యులు అశేషంగా తరలి వచ్చి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే చంద్రశేఖర్ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన నాయకులు,కార్యాకర్తలు,ప్రజలు

తాటిపర్తి ని గజ మాలలతో సత్కారం

వైసీపీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు



**యర్రగొండపాలెం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం,పుల్లలచెరువు,త్రిపురాంతకం,పెద్దరవీడు,పెద్ద దోర్నాల మండలాల్లోని ఎంపీపిలు,జడ్పీటిసిలు,ఎంపిటిసిలు,సర్పంచులు,పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే చంద్రశేఖర్ ను భారీ గజమాలతో సత్కరించి,నోట్ బుక్స్,పెన్నులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు.అనంతరం నాయకులతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంత కిరణ్ గౌడ్,జెడ్పీటిసి చెదూరి విజయ్ భాస్కర్,వైసీపీ మండల కన్వీనర్లు,ఏకుల ముసలా రెడ్డి,దోమకాల వెంకటేశ్వర్లు,పాలిరెడ్డి క ృష? రెడ్డి,గంట వెంకట రమణ రెడ్డి,కందూరి కాశి విశ్వనాద్,సర్పంచులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరిక్షన్ బాబుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినా నాయకులు,ప్రజలు



**యర్రగొండపాలెం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం టీడీపీ నాయకులు,కార్యకర్తలు కోలాహలంగా నిర్వహించారు.నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి గజమాలతో,చాలువలతో ఘనంగా సత్కరించారు.పెన్నులు,నాట్ బుక్ లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు చిట్యాల వెంగల రెడ్డి,పోట్ల గోవిందు,మేకల వలరాజు, మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాబు,టీడీపీ నాయకులు చేకూరి సుబ్బారావు,ఐటీ వింగ్ అధ్యక్షుడు కందుల మల్లికార్జున రెడ్డి,తోట మహేష్ నాయుడు,మంత్రు నాయక్,కందుల నారాయణరెడ్డి,కంచర్ల సత్యనారాయణ గౌడ్,వెంకట కోటయ్య,మస్తాన్ వలి,చెదూరి గంగయ్య,చెదూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలలో మాజీ ఎంపీ మార్గాని భరత్

రాజమండ్రి సిటీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మరియు మాజీ పార్లమెంటు సభ్యులుద మార్గాని భరత్ ...
నాయకులు కార్యకర్తలు సన్నిహితులు శ్రేయోభిలాషులు నడుమ నూతన సంవత్సర వేడుకలను పాల్గొన్న మార్గాని భరత్..
















**రాజమహేంద్రవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** నగర ప్రజలు రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్య ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని భరత్ ఆకాంక్షించారు... ఈ సమయంలో వైఎస్ జగన్ పాలనలో ప్రజలు ఉండి ఉంటే ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు, అలాగే ఆడపడుచులకు వాళ్ళ ఖాతాలో డబ్బులు జమ అయ్యి పండుగను కొత్త సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకుని ఉండే వారని భరత్ తెలిపారు... జగనన్న పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం అక్క చెల్లెమ్మల సాధికారత కోసం పోరాడుతూనే ఉంటుందని ఎల్లప్పుడూ ప్రజలకు మేము అందుబాటులో ఉంటామని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరల జగనన్న ప్రభుత్వం వచ్చి మంచి రోజులు రావాలని ఈ కొత్త సంవత్సరం సందర్భంగా మార్గాని భరత్ ఆకాంక్షించారు ఈ వేడుకలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర వేడుకలలో ఆనందంగా పాలుపంచుకున్నారు...

## ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?

ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రోటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రోటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రోటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రోటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రోటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు



గతంలో, ప్రోటీన్ బార్‌లు లేదా హై-ప్రోటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రోటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రోటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రోటీన్ బార్‌లు, ప్రోటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రోటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రోటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రోటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రోటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

### లాభాలు:

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రోటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రోటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రోటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రోటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

### నష్టాలు:

ప్రోటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

## భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.



### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

## విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియస్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

**బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!**

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం
అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..
అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

## ఉలవలు తింటే ఇన్ని లాభాలా..?

# ఈ అనారోగ్యాలన్నీ పరార్..!



ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలవలు ఎంతో ఆరోగ్యకరం. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవటం వల్ల పోషకాహార లోపం సమస్యను అధిగమించవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఉలవలు తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కంటెంట్ లభిస్తుంది. ఫలితంగా మలబద్దకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మన ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉలవలలో పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, పాస్ఫరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్గ్లైసీమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో ఉలువలు తీసుకుంటే%ా% శ్వాస సమస్యలు తగ్గుతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలువలను డైట్ లో చేర్చుకోవటం వల్ల మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి.

## నందికొట్కూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు

నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు...
డాక్టర్ దారా. సుధీర్.. వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జి నందికొట్కూరు.






**నందికొట్కూరు జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా నందికొట్కూర్ వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ డాక్టర్ దారా సుధీర్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు వైఎస్ఆర్సిపి పార్టీ యువజన విభాగంరాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నందికొట్కూరు నియోజకవర్గం ప్రజలందరికీ, మహిళలకు, యువకులకు, కార్మికులకు,రైతులకు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నూతన సంవత్సరం మొత్తం దేవుని యొక్క ఆశీస్సులు, సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు మన్సూరు, పట్టణ ఉపాధ్యక్షుడు కాటం మధుసూదన్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాజమహేంద్రవరంలో ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభ వేడుకలు

బీజేపీ శాసనమండలి ఫ్లోర్ లీడర్, మరియు ఎం. ఎల్. సి. శ్రీ సోము వీర్రాజు మరియు ముఖ్య అతిధిగా బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ ప్రెసిడెంట్ శ్రీ పీక్కి నాగేంద్ర.







**రాజమహేంద్రవరం జనవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు స్థానిక మద్దురి అన్నపూర?య్య పార్క్, జండా పంజా రోడ్ జంక్షన్ నందు , శివ బిర్యానీ ఎదుట, రాజమండ్రి నందు నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభ సందర్భంగా బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ కన్వీనర్ పడాల నాగరాజు గారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం నకు విశిష్ట అతిధిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, బీజేపీ శాసనమండలి ఫ్లోర్ లీడర్, మరియు ఎం. ఎల్. సి. శ్రీ సోము వీర్రాజు గారు మరియు ముఖ్య అతిధిగా బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ ప్రెసిడెంట్ శ్రీ పీక్కి నాగేంద్ర గారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు వీర్రాజు గారు కేక్ కట్ చేసి కార్యకర్తలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, తదుపరి దేశంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలు పట్ల ఆకర్షితులైన పలుగురు యువత నూతన సంవత్సరం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారు సమక్షంలో పార్టీలో చేరారు, నాగేంద్ర గారు యువతను కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559